

# మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 10, డిసెంబర్ 2025 | 16 పేజీలు







అన్ని వసతి సౌకర్యాలతో తాత్కాలిక విడిది గృహాల ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

2వ పేజీలో...

# కనువిందు చేసేలా.. ముక్కోటి ఏర్పాట్లు

**భద్రాచలం, ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి నదిలో జరిగే తెప్పోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు కనువిందు చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మంగళవారం గోదావరి కరకట్ట ప్రాంతంలో తేప్పోత్సవం జరిగే ప్రదేశాలు, రివర్ ఫెస్టివల్ కొరకు నిర్మాణం చేపట్టే తాత్కాలిక పర్యాటకుల విడిది గృహాలు, వివిధ గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్, పర్యాటకులు విహరించే బోట్ షికార్ సంబంధించిన పరిసరాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా పర్యాటకులకు అన్ని వసతి సౌకర్యాలతో తాత్కాలిక విడిది గృహాలు, వివిధ పాఠశాలల బాలబాలికలచే కల్చరల్ ప్రోగ్రామ్స్ అలాగే వివిధ కళాకృతులకు సంబంధించిన స్టాల్స్ భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేశామని, ఈ సంవత్సరం కూడా ఇంకా పెద్ద ఎత్తున పర్యాటకులు వీడిది గృహాలలో ప్రశాంతంగా సేద తీరడానికి మరియు తేప్పల మీద విహరించడానికి బోట్ సౌకర్యం, బస చేసిన వారికి డైనింగ్ హాల్ ఏర్పాట్లు విడిది చేసే ప్రాంతమంతా విద్యుత్ కాంతులు వెదజల్లేలా సోలార్ విద్యుత్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, చుట్టూ ఉన్న గోదావరి అందాలను సెల్ఫీ ద్వారా ఫోటోలు తీసుకోవడానికి సెల్ఫీ పాయింట్ కూడా



2వ పేజీలో...

# నకిలీ నోట్ల కుట్ర?

## ఇల్లందు మండలం సర్పంచ్ అభ్యర్థులపై అనుమానాలు..

## గిరిజన ఓటర్లలో ఆందోళన



ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ దశ పోలింగ్ సమయం దగ్గర పడుతుండగా, ఇల్లందు మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కొందరు సర్పంచ్ అభ్యర్థులు భారీ ఎత్తున నకిలీ నోట్ల పంపిణీకి సిద్ధమవుతున్నారన్న అనుమానాలు తీవ్ర చర్చకు దారితీశాయి.సమాజంలోని అత్యంత అణగారిన వర్గాలను !! గిరిజన తండాలు, గూడెంలలో నివసించే నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని డబ్బు ప్రలోభాల ద్వారా ఓట్లు దోచుకోడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారం బయటకు వచ్చింది.

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో

# భారీ భద్రత

క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలు

953 కేసుల్లో 6403 మందిని తహసిల్దార్ ఎదుట బైండోవర్

బెల్ట్ షాప్ లో విక్రయిస్తున్న 12 లక్షల విలువ చేసే 12 వందల లీటర్ల మద్యం సీజ్

16 సరిహద్దు చెక్ పోస్టుల ద్వారా విస్తృత తనిఖీలు

ఎన్నికలలో 5 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా..

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో రెండు వేల

2వ పేజీలో...

## కనువిందు చేసేలా ముక్కోటి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గోదావరి పక్కన ఏర్పాటు చేసిన స్టేజి నుండి భద్రాచలం పట్టణం మొత్తం వినిపించేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తామని,అలాగే ఎస్ హెచ్ జి గిరిజన మహిళలు తయారు చేసే ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్ బిస్కెట్లు, సబ్బులు, షాంపూలు, ఆర్గానిక్ నెయ్యి మరియు భక్తులకు అవసరమయ్యే తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అలాగే మరొక పర్యాటక గ్రామం దుమ్ముగూడెం మండలంలోని పాత తరం కట్టడాల బొజ్జిగుప్ప గ్రామం చాలా అందంగా ఉంటుందని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకునే భక్తులు తప్పనిసరిగా ఇక్కడ ఏర్పాటుచేసిన విడిది గృహాలు, స్టాల్స్, బోటింగ్ షికారు, బొజ్జిగుప్ప గ్రామం తప్పకుండా సందర్శించి గిరిజనుల అతిథి మర్యాదలను స్వీకరించి సంతోషంగా వారి గమ్యస్థానాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ ఏర్పాట్లు అన్ని పది రోజులలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, దేవస్థానం ఈవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ డీఈ జీవన్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

మందితో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని, డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే 953 బైండోవర్ కేసుల్లో 6403 మందిని తాహసిల్దార్ ఎదుట హాజరు పరిచామని పేర్కొన్నారు.

జిల్లాలో జరిగే మూడు విడతల పోలింగ్ లో 184 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంలో" స్పెషల్ బ్రాంచి, ఇతర సిబ్బందితో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 16 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి తనిఖీ కేంద్రం వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఉంటుందన్నారు. గ్రామాల్లో అనధికారిక మద్యం నిల్వలు ఏర్పాటు చేసుకున్న మద్యం గొలుసు దుకాణాలపై దాడులు చేసి 12 లక్షల విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది ఆయుధాలను జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో అప్పగించారని తెలిపారు. 207 మంది రౌడీ షీటర్లు 1100 మంది ట్రబుల్ మంగర్స్ పాతనేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలు జరిగే డివిజన్లలో ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించాని అన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలాల్లో సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల వారీగా భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### గ్రామ పంచాయతీ పోలింగ్ కు పోలీస్ బందోబస్త్

అడిషనల్ డీసీపీలుప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య తో పాటు సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పోలీస్, హోంగార్డ్ సిబ్బంది మొత్తం 2000 మంది బందోబస్త్ లో పాల్గొన్నారు.

## నకిలీ నోట్ల కుట్ర?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ వార్తలు సోషల్ మీడియా సహా పలు వర్గాల్లో వైరల్ అవుతున్నాయి.ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో భయం, అసహనం వ్యక్తమవుతోంది"ఇప్పుడే నకిలీ డబ్బులతో మమ్మల్ని మోసం చేయాలనుకుంటున్నారంటే.. గెలిచాక గ్రామ నిధులు ఏమవుతాయో?" అని పలువురు గిరిజన ఓటర్లు ఆవేదన చెందుతున్నారు.ఓటు అమ్ముకోమని విజ్ఞప్తినిపుణులు, సామాజిక వేత్తల అభిప్రాయం ప్రకారం!!ఓటు కేవలం ఓ కాగితం కాదు.అది గ్రామ భవిష్యత్తు దిశను మార్చే శక్తి.తాత్కాలిక ప్రలోభాల కోసం, నకిలీ నోట్ల మాసిఓటు విలువను తగ్గించకూడదని వారు హెచ్చరిస్తున్నారు.అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలిఈ అనుమానాల నేపథ్యంలో గ్రామస్తులు ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థలు తక్షణమే రంగంలోకి దిగాలని డిమాండ్ చేస్తున్నారు.నకిలీ నోట్ల సరఫరాపై గట్టి పర్యవేక్షణనైతిక రాజకీయ ప్రలోభాలకు గట్టి చ్యన్నికల సమగ్రత కాపాడుటంఅధికారుల ప్రధాన బాధ్యతగా ప్రజలు గుర్తుచేస్తున్నారు.ప్రజాస్వామ్యానికి ఇది సవాలుఎన్నికల ప్రక్రియపై ప్రజల నమ్మకానికి ఇటువంటి వార్తలు పగులు పెట్టే ప్రమాదం ఉందని నిపుణుల హెచ్చరిక.పట్టుబడినపుడు కఠిన చర్యలు తప్పవని వారు అభిప్రాయపడుతున్నారు.

## సిద్దిపేటలో దళిత విద్యార్థినికి ఆర్థిక చేయూత

### -వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ నుంచి రూ.1.50 లక్షల సాయం




గోదావరిఖని ,ప్రభాతవార్త: సురభి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన దళిత విద్యార్థిని సౌజన్యకు కాలేజీ ఫీజుల కోసం వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ నుంచి రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్ర నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో మంగళవారం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు విద్యార్థిని సౌజన్యను అభినందిస్తూ.. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా సిద్దిపేటలోని నా కార్యాలయాన్ని సంప్రదించండని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు అభిలాష్ రంగినేని తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, ఆదరణను జీర్ణించుకోలేకనే ఆరోపణలు, విమర్శలు

### యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, మంత్రి శ్రీధర్‌బాబుకు రోజు రోజుకు పెరుగుతున్న జనాధారణను జీర్ణించుకోలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసత్యపు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారని అనడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఉద్యోగాల విషయంలో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత భర్తీ చేసిన ఉద్యోగాలు 61,379 అని, దానిలో 8,632 సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని, దీంతో కలిపి మొత్తం 70,011 ఉద్యోగం ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. మంథని నియోజకవర్గానికి జెఎన్‌టియు ఉద్యానవన యూనివర్సిటీని, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీని తీసుకు వచ్చిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. యుపిఎస్‌సి తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. వార్షిక జాబ్ క్యాలెండర్ కోసం ప్రయత్నం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ మంత్రిగా లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చారని అన్నారు. ఎంఎస్‌ఎంఈ పాలసీ రూపకల్పన చేసిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, అనుమ రాములు, మార్కరాజు, తడబోయిన సాగర్, ఐఎన్‌టియుసి నాయకులు దశరథం గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు సారయ్య నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మొత్కూ అవినాష్, మీర్జా అప్సర్, యువజన కాంగ్రెస్ నాయకులు బాదే ధోని, పూజారి రాకేష్, ప్రశాంత్ గౌడ్, బాదే తేజ, బోర్లు సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విశిష్ట కృషికి దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్



పెద్దపల్లి, ప్రభాతవార్త: సామాజిక సేవలో విశిష్ట కృషికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. సామాజిక సేవ రంగంలో చేస్తున్న వినూత్న సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డు ప్రకటించింది. ఈ నెల 13న చెన్నైలో జరుగనున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్‌లో నగేష్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్లు వ్యవస్థాపకుడు డాక్టర్ పి.మా న్యువెల్ తెలిపారు. ఈ గౌరవం వ్యక్తిగత విజయమేమీ కాదని, సమాజ మార్పు కోసం కృషి చేస్తున్న సేవా వర్గాలందరికీ వచ్చిన గుర్తింపని, ఇది నా బాధ్యతను మరింత పెంచుతోందని నగేష్ పేర్కొన్నారు.

## 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో.. ప్రత్యేక ఆకర్షణగా సిరిసిల్ల చీర

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో నల్లా విజయ్ ప్రత్యేకంగా ప్రదర్శించిన అగ్గిపెట్టె లో ఇమిడి పోయే సిరిసిల్ల చీర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.హ్యాండ్లూమ్, టెక్స్టైల్, హ్యాండి క్రాఫ్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళా లో విజయ్ ఈ చీరను ప్రదర్శించగా సమ్మిట్ లో పాల్గొన్న వ్యాపార వేత్తలు ఆసక్తి గా తిలకించారు.చీర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# అమరనేనిని సర్పంచ్ గా ఆదరించండి: ఎమ్మెల్సీ మధు

వైరా రూరల్ డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

వైరా మండలంగొల్లన్నపాడు సర్పంచ్ గా విద్యావేత్త అమరనేని అప్పారావు ఉంగరం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలి అనిశాసన మండలి సభ్యులు తాతా మధు, వైరా మాజీ ఎంపీపీ లు కట్టా కృష్ణార్జున్ రావు,బొంతు సమత పిలుపు పిలుపునిచ్చారు సర్పంచ్ అభ్యర్థి అమరనేని అప్పారావు ఉంగరం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలి అనిడిసెంబర్ 11 జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్, సిపిఐ, తెలుగు దేశం, ఎంఆర్ పిఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి అమరనేని అప్పారావు విజయం తో సమగ్ర గ్రామ అభివృద్ధి కి మార్గం అవుతుంది అని అన్నారు. వందలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించిన వ్యక్తి అప్పారావు అని, ప్రజ సమస్యలు పై అవగాహన తోపాటు రాజకీయ నిబద్ధత కలిగిన అప్పారావు ఉంగరం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అభ్యర్థి అమరనేని అప్పారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు కిలారు శ్రీనివాసరావు, వనమా విశ్వేశ్వరరావు, మద్దెల రవి, వెంపటి కృష్ణ, మడుపల్లి నాగేశ్వరరావు, అమరనేని కృష్ణ, కిలారు శ్రీనివాసరావు, వెంపటి రాజా, అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మడుపల్లి ఏసు, కందుల సత్యం తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## ముగిసిన నామినేషన్ల పరిశీల న ఆరుగురు సర్పంచులు ఏకగ్రీవం!

కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త



మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన సింగరేణి మండలం లో మంగళవారం ముగిసాయి. మండలంలో 41 గ్రామపంచాయతీలకు ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. కొత్త తండా టేకులగూడెం బోటి తండా కొత్త కమలాపురం వెంక టి యా తండా గిద్దవారిగూడెం పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి. ఈ పంచాయతీలకు సంబంధించిఅధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంటుంది. గిద్దవారిగూడెం సర్పంచ్ గా ఈశాల వెంకటేశ్వర్లు కొత్త తండా గ్రామపంచాయతీ సర్పంచిగా ధారావత్ మంగీలాల్ టేకులగూడెం గుమ్మడి సందీప్ వెంక టియా తండా బానోతు బుల్లి కొత్త కమలాపురం సర్పంచ్ గా రాథోడ్ సులోచన బోటి తండా భూక్య తులసిరామ్ ఏకగ్రీవం కానున్నారు. అయితే అధికారులు సర్పంచులకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్కు పంపగా అక్కడ ధ్రువీకరించాల్సి ఉంది.257 నామినేషన్లు 356 వార్డ్ మెంబర్లకు860 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు అందజేశారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 13 కేంద్రాల ద్వారా నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేశారు.

## విద్యార్థినికి సైకిల్ వితర ణ



వైరా టౌన్ డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా లయన్ పుల్లారావు లయన్ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా వైరా కి చెందిన ఎం. హేమశ్రీ కు సైకిల్ ను అందించారు. అనంతరం కేక్ కట్ చేసారు ఈ కార్యక్రమము లో లయన్ లగడపాటి ప్రభాకరరావు జిల్లా మార్కెటింగ్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదుకోవటం గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈకార్యక్రమము లో డిస్ట్రిక్ట్ విజన్ కో ఆర్డినేటర్ లయన్ శ్యాంబాబు ఉండ్రు, డి సి లయన్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, మరియు ట్రెజరర్ గంగవరపు కిషన్ రాయ్, సెక్రటరీ వుయ్యూరు రామకృష్ణ,కె గోపి,లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది

## అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త

మూడో విడత గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఉపసంహరణ మంగళవారం సాయంత్రం గడువు ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించారు. ఆయా గ్రామపంచాయితీల వద్దకు పోటీ చేసిన అభ్యర్థులు గుర్తుల కోసం తరలివచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ నెలకొని ఉన్న నేపథ్యంలో ప్రచారానికి వారం రోజులు వ్యవధి మాత్రమే ఉండటంతో గుర్తులు తీసుకుని ఇంటింటికి వెళ్ళి ప్రచారాన్ని రాత్రే నుండి ప్రారంభించారు.

## రంగం బంజర్, బస్వాపురం గ్రామపంచాయితీలు ఏకగ్రీవం వెంగన్నపేటలో పది వార్డులు ఏకగ్రీవం సర్పంచ్‌కు పోటీ

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త



నామినేష న్ల ఉపసం హ ర ణ గ డు వు మంగళవారం సాయంత్రం ముగియడంతో తల్లాడ మండలంలో రంగం బంజర, బస్వాపురం గ్రామపంచాయితీలు ఏకగ్రీవంగా నమోదు కాగా, వెంగన్నపేటలో పది వార్డులకు పది వార్డులు ఏకగ్రీవంగా కాగా, సర్పంచ్ బరిలో ముగ్గురు ఉన్నారు. నాలుగు రోజుల క్రితమే బిల్లుపాడు గ్రామపంచాయితీ ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. దీంతో మూడు గ్రామపంచాయితీలు ఏకగ్రీవం కాగా, వెంగన్నపేటలో నాటకీయ పరిణామాల మధ్య వార్డు సభ్యులు పోటీ లో నుండి విరమించుకోగా, పది వార్డులు ఏకగ్రీవమయ్యాయి. రంగంబంజర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా దేవరపల్లి శ్రీను, బీఆర్ఎస్ అభ్యర్థి పాలిగొర్ల కృష్ణ ఎన్నికయ్యారు. బస్వాపురం సర్పంచ్‌గా పాశం హైమావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 27 గ్రామ పంచాయితీలకు గాను 3 పంచాయితీలు ఏకగ్రీవం కాగా, 24 పంచాయితీల్లో ఎన్నికలు జరగను న్నాయి. దాదాపు పది గ్రామపంచాయితీల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య నువ్వా.. నేనా.. అన్నట్లుగా పోటీ కొనసాగుతుండగా మూడు, నాలుగు పంచాయితీల్లో ఏక పక్షంగానే ఎన్నిక జరగనుంది.

## తల్లాడలో సోనియా గాంధి జన్మదిన వేడుకలు



తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధి జన్మదిన వేడుకలు మంగళవారం తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, కోడూరి రాము, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సుజ్ఞానపురంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు భారీగా నాటు సారా స్వాధీనం ధ్వంసం

దుమ్ముగూడెం .ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామం సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన నాటుసారా నిల్వలపై భద్రాచలం ఎక్సైజ్ సిబ్బంది మంగళవారం మెరుపు దాడి చేశారు ఈ సందర్భంగా ఆ గ్రామ పరిసర ప్రాంతాల్లో తనిఖీ చేయగా సుమారు 1900 లీటర్ల నాటు సారాను గుర్తించి స్వాధీనపరచుకున్నారు అనంతరం నాటు సారాను ధ్వంసం చేశారు నాటుసారా తయారుచేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం గ్రామస్తులను హెచ్చరించారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు సీతారాములు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై గౌతమ్ దుమ్ముగూడెం ఎస్ఐ రాజశేఖర్ పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది రాజకీయ నాయకులు ఏర్పాటు చేసే విందుల్లో పాల్గొనవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి భోజనాలకు డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుందని, అవసరమైతే మధ్యాహ్న భోజన కార్మికుల చేత వంట చేయించుకోవాలని తప్పా రాజకీయ నాయకులు ఏర్పాటు చేసే భోజనాలను స్వీకరించ వద్దని కోరారు. అలా చేసిన యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమీషన్ ఆదేశాలను పాటించాలని మండల ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న రామకృష్ణను మండలంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ రామకృష్ణ, తహశీల్దార్ టి. కరుణాకరరెడ్డి, ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎస్సై వెంకటేష్, పంచాయితీ కార్యదర్శులు సిద్ధిఖ్ మియా పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో 62, వార్డు సభ్యులకు 252 మంది

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో 24 గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు జరగనున్న ఎన్నికల్లో పోటీలో 62 మంది, వార్డు సభ్యులకు 252 మంది బరిలో నిలిచారు. మండలంలో 27 గ్రామపంచాయితీలకు 3 పంచాయితీలతో పాటు 46 వార్డులు ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. బరిలో 205 వార్డులకు గాను 487 మంది బరిలో నిలిచారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జెడ్పి సీఈవో

కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా కారేపల్లి మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసీవింగ్ సెంటర్ లను, జూనియర్ కాలేజ్ ప్రాంగణాన్ని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీక్ష రైనా మంగళవారం సందర్శించారు. ఈ నెల 17వ తేదీన జరగనున్న పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించి, ప్రశాంతంగా జరగడానికి అధికారులకు, సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో అనంతుల రమేష్, ఎంపీడీవో పొన్నారి శ్రీనివాసరావు, ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాం..ధైర్యంగా ఓటెయ్యండి

### -పోలీసుల ఫ్లాగ్ మార్చ్ లో ఏఎస్పీ విక్రాంత్

భద్రాచలం, ప్రభాతవార్త:

ఓటర్లు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ , సిఐ ఎం.నాగరాజులు పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికలను దృష్ట్యా భద్రాచలం పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



మంగళవారం భారీగా పోలీసులు కవాతు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటు హక్కును ఎన్నికల్లో వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైన అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. అనుమతి లేకుండా రాజకీయ పక్షాలు సభలు, సమావేశాలు




నిర్వహించవద్దని కోరారు. ప్రజలకు పూర్తి భద్రతను కల్పిస్తామని, సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలిగించిన తమకు తెలియజేసి సహకరించాలని కోరారు.ఓటర్లను ప్రలోబాలకు గురిచేసినా మద్యం, నగదు, ఇతర వస్తువులను రవాణా చేసినా ఉపేక్షి ంచేది లేదన్నారు. ఎన్నికల నియమావళికి ప్రతి ఒక్కరు లోబడి నడుచుకోవాలని కోరారు. ఈ కవాతులో పట్టణ ఎస్ఐలు రామకృష్ణ, సతీష్, శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, స్పెషల్ బెటాలియన్ పోలీసులు, సాయుధ బలగాలు, పాల్గొన్నారు.

# దివ్యాంగ, అనాధ చిన్నారులను కంటికి రెప్పలా చూసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం,ప్రభాతవార్త :

పెంచి పోషించలేక అనాధగా వదిలేసిన చిన్నపిల్లలను, అంగవైకల్యం ఉన్న చెవిటి, మూగవారు ఉన్నా వారికి భద్రాచలంలోని శిశు గృహ అనాధ పిల్లల ఆశ్రమంలో వారికి అన్ని సౌకర్యాలు కల్పించి కంటికి రెప్పల చూసుకొని తల్లిదండ్రుల వలె లాలించి వారిని పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత శిశు గృహ నిర్వాహకులపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.మంగళవారం భద్రాచలంలోని శిశు గృహ అనాధ పిల్లల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమంలోని పరిసరాలను పిల్లలకు అందుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలను పెంచి పోషించడానికి సౌకర్యాలు కల్పిస్తామని, చిన్నారుల కదలికలు వారి ఆరోగ్య స్థితిగతులు మరియు వయసుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలని, ఎవరైనా పసిపాపలు రక్తహీనత కలగకుండా మంచి పౌష్టికారమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని అన్నారు. అనాధ ఆశ్రమంలో చేరే పిల్లలకు వారు అనాధలం అన్న ఆలోచన వారి మనసులో రాకుండా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వారికి ప్రేమానురాగాలు చూపించాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా రోడ్లమీద తిరుగుతున్న అనాధ పిల్లలను, రైల్వే స్టేషన్లో కానీ బస్టాండ్ లో కానీ, నిర్మానుషమైన ప్రదేశాలలో కానీ అనాధ శిశువులు ఉన్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు తప్పనిసరిగా అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించాలని అన్నారు. అనాధాశ్రమంలో చేర్పించినంతమాత్రాన వారి బాధ్యత తీరలేదని వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుతున్నది లేనిది అప్పుడప్పుడు సంబంధిత అధికారులు గమనిస్తూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శిశు గృహ ఏఎన్ఎం యశోద మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖైదీలకు జీవనోపాధిపై మెలకువలు నేర్పించాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం,ప్రభాతవార్త :

క్షణిక ఆవేశంలో తెలిసో తెలియకో నేరాలు చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు వారిని ఖాళీగా ఉంచకుండా ఉపాధి కల్పించే శిక్షణలు అందించి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనగా ఉండి జీవనోపాధి పెంపొందించుకునేలా జైలు అధికారులు మెలకువలు నేర్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని స్పెషల్ సబ్ జైల్ ను సందర్శించి ఖైదీలు తయారు చేస్తున్న హెర్బల్ అగరబత్తి మేకింగ్ యూనిట్ను మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఖైదీలకు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు తయారు చేస్తున్న హెర్బల్ అగరబత్తిలు చాలా బాగున్నాయని, వీరు తయారు చేస్తున్న అగర్బత్తీలు లోకల్ మార్కెట్ ద్వారా అమ్మకాలు జరుపుకోవాలని, అలాగే పేపర్ కప్పులు పేపర్ బాక్సులు యూనిట్ కూడా పెట్టుకుంటే ఖైదీలకు ఆర్థికంగా మరియు బయటకు వెళ్లిన తర్వాత ఉపాధి అవకాశాలు పొందటానికి వీలుంటుందని అన్నారు. తక్కువ ఖర్చుతో కౌజ్ పిట్టల పెంపకం ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఏర్పాట్లు చేసుకోవాలని జైలర్కు సూచించారు. రాత్రిపూట చదువుకున్న ఖైదీల ద్వారా మిగతా ఖైదీలకు చదువు నేర్పించాలని అన్నారు. ఖైదీల ఉపాధి అవకాశాల కొరకు మేకింగ్ యూనిట్ కి సంబంధించి రోలింగ్ మిషన్ మరియు కాంపిటీషన్ పరీక్షలకు హాజరయ్యే ఖైదీలకు లైబ్రరీలో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు అందజేస్తానని, కౌజు పిట్టల పెంపకం సంబంధించిన ఏర్పాట్లు త్వరిత గతిన చేసుకోవాలని అన్నారు. ఇక్కడికి వచ్చే ఖైదీలకు వారిలో మార్పు రావడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తామని, వారు ఏ పనులు అంటే ఇష్టపడతారో వారికి పనులు చేసే అవకాశం కల్పిస్తామని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా వినోదానికి సంబంధించిన కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తామని, ముఖ్య సందర్భాలలో ఆటల పోటీలు కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లు చేసి బహుమతులు అందజేస్తామని, మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం ప్రతిరోజు అందిస్తామని, సత్ప్రవర్తన కలిగి ఉన్న ఖైదీలకు బయట పెట్రోల్ పంపులలో పనిచేసే అవకాశం కల్పిస్తున్నామని జైలర్ ఉపేందర్ కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మరియు సబ్ జైలుకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థాన ఆంగ్ల సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఆంగ్ల సంవత్సరాది నూతన క్యాలెండర్ -2026 క్యాలెండర్ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అవతారాలలో ఉన్న ఈ క్యాలెండర్లను దేవస్థానం కౌంటర్ల వద్ద సరసమైన ధరలకు అందుబాటులో ఉంచామని వెల్లడించారు. కావున భక్తులు కొనుగోలు చేసి శ్రీస్వామి వారి సేవలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# పుష్కర ఘాట్ల ఏర్పాట్లపై పరిశీలన

### దుమ్ముగూడెం పర్ణశాల సున్నంబట్టి గోదావరి ప్రాంతాలను పరిశీలించిన కన్సల్టెంట్ బృందం

దుమ్ముగూడెం .ప్రభాతవార్త



వచ్చే గోదావరి పుష్కరాల్లో భక్తులు గోదావరి పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా కొత్తగా పుష్కర్ ఘాట్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు హైదరాబాదుకు చెందిన ఈ వై కన్సల్టెంట్ బృందం మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాలను పరిశీలించింది మండల పరిధిలోని పర్ణశాల దుమ్ముగూడెం సున్నం బట్టి తదితర గ్రామాల వద్ద గోదావరి ప్రాంతాలను పరిశీలించారు తొలుత పర్ణశాలను సందర్శించి పర్ణశాలలో గతంలో నిర్మించిన పుష్కర ఘాట్లను పరిశీలించారు అలాగే ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితులను అంచనా వేశారు సీతమ్మ సాగర్ నిర్మాణం పూర్తయితే గతంలో ఉన్న పుష్కర ఘాట్లు పూర్తిగా నీటిలో మునిగిపోయే అవకాశాలు ఉన్నాయి అక్కడ గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన తరువాత శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు సీతమ్మ సాగర్ నిర్మించే ప్రదేశం సున్నం బట్టి గ్రామాన్ని సందర్శించారు అనంతరం దుమ్ముగూడెం గ్రామం సందర్శించి దుమ్ముగూడెం గోదావరి వద్ద నందులరేవు ప్రాంతాల్లో పరిశీలించారు గతంలో ఉన్న పుష్కర ఘాట్లను ప్రస్తుత వాటి పరిస్థితిని చూశారు దుమ్ముగూడెం లోని భక్తులకు పుణ్య స్థానాల ఆచరించేందుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని స్థానికులు ఆ బృందం దృష్టికి తీసుకువెళ్లారు అలాగే దుమ్ముగూడెం లోని పలు దేవాలయాలు కూడా పురాతన దేవాలయాలుగా అనేక పేరు ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయంటూ గ్రామస్తులు ఆ బృందం దృష్టికి తీసుకువెళ్లారు దుమ్ముగూడెంలో శ్రీ ఆత్మరామచంద్రస్వామి వారి దేవాలయం శ్రీ విగ్నేశ్వర స్వామి దేవాలయం శ్రీ నందీశ్వర స్వామి దేవాలయం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయాలు ఉన్నయని నిత్యం అనేకమంది భక్తులు దేవాలయాల్ని సందర్శిస్తుంటారని వారి దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన ఈ వై కన్సల్టెంట్ బృందం సాయితేజ కుషా సహరిమ్ ఇరిగేషన్ ఏఈ రాజ్ సుహాస్ పి టి మస్తాన్ వల్లీ తదితరు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**తీర్పు వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కొత్తగూడెం గణేష్ బస్తీకి చెందిన కేతేపల్లి సురేష్ తన ఫిర్యాదులో... తన తమ్ముడైన సుధాకర్ తమ కుటుంబంతో జీవిస్తూ వ్యాపారం చేసుకుంటూ గణేష్ బస్తీలో నివాసం ఉంటున్నాడని, 2021 సెప్టెంబర్ 8 న రాత్రి వారి మరదలు ప్రమీల ఫోన్ చేసి తన తమ్ముడు ఇప్పుడే వస్తానని టీఎస్ 28 ఇ 8023 అనే మోటార్ సైకిల్ పై వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు అని చెప్పగా, చుట్టుపక్కల వెతికారనీ, తెలిసిన బంధువులను అడిగారని ఎక్కడ కనిపించలేదు. మరుసటి రోజు 9/ 9 /2021న ఎదురుగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో గల చిప్ప ముత్తిలింగం కాలనీ దగ్గర ఖాళీ ప్రదేశంలో ఒక వ్యక్తి చనిపోయినారని తెలిసి మేము వెళ్లి చూసేసరికి అక్కడ తన తమ్ముడు సుధాకర్ చనిపోయినట్లుగా గుర్తించారని, అతనినీ పరిశీలించి చూడగ తలపైన రక్తగాయాలు ఉన్నాయని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కె .అంజయ్య కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గురుస్వామి కేసు దర్యాప్తులో భాగంగా చనిపోయిన వ్యక్తి ఫోన్ కాల్ రికార్డు ఆధారంగా లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండకు చెందిన షేక్ బాషా క్రితము సుధాకర్ ను డబ్బులు అడిగితే లేవన్నాడని, స్నేహాన్ని అడ్డం పెట్టుకొని కేతేపల్లి సుధాకర్ ను ఫోన్ ద్వారా పిలిపించి, లక్ష్మీదేవి పల్లి మండలం ఎర్రగడ్డ లోని చిప్ప ముత్తిలింగం జామాయిల్ తోట వద్ద మధ్యగల ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి తులము న్నార బంగారు చైను, తులము గోల్డ్ రింగ్ బంగారం అపహరించి చంపాలని ఉద్దేశంతో ఇనుప గొట్టంతో తల వెనుక భాగంలో కొట్టి చంపి, అట్టి బంగారు వస్తువులను తీసుకొని వెళ్ళాడని, పరిశోధన చేసి దర్యాప్తు అనంతరం షేక్ బాషా పై కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 16 మంది సాక్షులను విచారించారు. చేత కొండకు చెందిన షేక్ పాషాపై నేరం రోజు కాగా, 302 ప్రకారం జీవిత ఖైదు, వెయ్యి రూపాయలు జరిమానా ,379 ప్రకారం మూడు సంవత్సరముల జైలు శిక్ష , రూ.1000 జరిమానా, జరిమాణ మొత్తం 2 వేల రూపాయలు చెల్లించవలెన ని, జైలు శిక్ష ఏకకాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. సాక్షులను విచారణ కోసం సకాలంలో కోర్టు కు సహకరించిన ప్రస్తుత ఎస్.ఐ. జి.రమణారెడ్డి ,కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య ,కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు,( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పి . సి. కే.అశోక్ లు సహకరించారు.




# వ్యక్తికి పది సంవత్సరాల జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** యువతిని మోసం చేసిన కేసులో వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం గుండాల గ్రామం యువతి 2023 నవంబర్ 16 న తన ఫిర్యాదు లో అదే గ్రామానికి చెందిన జవ్వాజి జోషి కిరణ్ తనను ప్రేమిస్తున్నానని నమ్మించి మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడని తదుపరి తనకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకో గా ప్రెగ్నెన్సీ వచ్చినదని తనను పెళ్లి చేసుకోమనగా నిరాకరించాడని పెద్దమనుషుల పంచాయతీ పెట్టించగా, తాను నేరం అంగీకరించి, నేను చేసింది వాస్తవమే కాని పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తున్నా, అని బూతులు తిట్టిమ, నీ దిక్కున చోట చెప్పుకో తనను చంపేస్తానని బెదిరించగా గుండాల పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ క రాజశేఖర్ కేసు నమోదు చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ ఎల్ రవీందర్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో పదిమంది సాక్షులను విచారించారు. కాస్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య కోర్టు లైసెన్ ఆఫీసర్ ఇన్ వీరబాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి మహమ్మద్ మహమూద్ పాష లు సహకరించారు.

# ఏరియాను సందర్శించిన భద్రత వారోత్సవాల తనిఖీ బృందం

**రుద్రంపూర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**





56వ వార్షిక భద్రత వారోత్సవాల సందర్భంగా జి.వి.టి.సి (సామూహిక వృత్తి శిక్షణ కేంద్రం) కొత్తగూడెం ఏరియాలో భద్రత వారోత్సవ కార్యక్రమం జరిగినది. దీనిలో భాగంగా భద్రత వారోత్సవాల తనిఖీ బృందం ను ఆహ్వానించడం జరిగినది. వార్షిక భద్రత వారోత్సవాల సందర్భముగా ముందుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం.వి నరసింహ రావు మరియు వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి, ఎస్.ఓ.టు జిఎం కొత్తగూడెం ఏరియా సభ్యులు వి.వి. మధుకర్ డిజిఎం(ఎస్ఎంఎస్), వి. వెంకట రాజు డిప్టై ఎస్ఈ (ఈ ఎం), జి.వి.టి.సి (సామూహిక వృత్తి శిక్షణ కేంద్రం) మేనేజర్ జి లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయం సిబ్బంది, శిక్షణ కొరకు వచ్చిన ఉద్యోగులు అప్రెంటిస్ సిబ్బంది అందరితో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. రక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా కళాబృందం వారు భూగర్భ గనిలో పనితీరును వివరించేలా చిరు నాటికను ప్రదర్శించి ఉద్యోగస్తులకు రక్షణ సూత్రాలను మరోమారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం.వి. నరసింహ రావు , వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను చేయాలని యొక్క ముఖ్య ఉద్దేశమని జీరో హాం తో బొగ్గు ఉత్పత్తి చేయాలని యొక్క ప్రతి సమావేశంలో, మాటలలో తెలియజేస్తూ ఉంటారని అన్నారు. ఈరోజు ఈ భద్రత వారోత్సవాలలో భాగంగా భూగర్భ గనిలో మరియు ఉపరితల గనులలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ వారు పనిచేసేటప్పుడు పని మీదే ధ్యాస ఉంచినట్లయితే ఎలాంటి యాక్సిడెంట్లు అవ్వకుండా చూసుకోవచ్చని, ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన పని స్థలాల్లో భద్రతతోని పని చేసినట్లయితే సింగరేణిలో జీరో పర్సెంట్ యాక్సిడెంట్ గా మనం ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని, అలాగే ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ నీ పక్కన పెట్టి మనకు కేటాయించిన పనిని పూర్తి చేసినచో ఎలాంటి ప్రమాదాలు జరగవని, అలాగే బైక్ మీద వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కొత్తగూడెం ఏరియా జీఎం తో పాటు వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జీఎం జి.వి. కోటి రెడ్డి, సభ్యులు వి.వి. మధుకర్, వి. వెంకటరాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లరావు, జీవిటిసి మేనేజర్ జి లక్ష్మణ్, జీవిటిసి అధికారి కే. చంద్రశేఖర్ ఇతర అధికారులు, జీవిటిసి శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, అప్రెంటిస్షిప్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరముల జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరములు కఠిన కారాగార శిక్షతో పాటు 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫుల్ అడిషనల్ చార్జ్ ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి... టేకులపల్లి మండలం, శంభుని గూడెంకు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన కుంపటి ప్రవీణ్ కుమార్ 2022/10/23 వ తేదీన తీసుకొని వెళ్లి అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన టేకులపల్లి పోలీస్ వారికి 2022/10/28 న ఫిర్యాదు చేసారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్. వి. రమణ మూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. కుంపటి ప్రవీణ్ కుమార్ పై నేరం రుజువు కాగా, భారత శిక్షాస్మృతి 376 ప్రకారము, ఫోక్సో చట్టం లోని సెక్షన్లు 5 రెడ్విత్ 6 ప్రకారం, ఇరువది సంవత్సరములు కఠిన కారగార శిక్ష, రూ .15,000 రూపాయల జరిమానా , జరిమానా చెల్లించనీ యెడల మరో ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. ఎల్.వీరాలాల్ లు సహకరించారు.

# వినోబానగర్, శంభునిగూడెం గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 9:** గ్రామ పంచాయతీల ఎన్నిక సందర్భంగా మండల పరిధిలోని వినోబానగర్, శంబునిగూడెం రెండు గ్రామ పంచా యతీలు ఏకగ్రీవ మయ్యాయి. వినోబానగర్ గ్రామంలో గంగావత్ నవీన్, శంబునిగూడెం గ్రామంలో తాటి సువార్త అభ్యర్థులను ఆయా గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికను నిలిపివేశారు. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా నామినేషన్ల స్వీకరణ అనంతరం మంగళవారం నామినేషన్ల ఉప సంహహరణకు గడువు ముగిసింది. వినోబానగర్, శంభునిగుడి గ్రామాల్లో ప్రజలు అంతా కలిసి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కట్టుబడి ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకున్నారు. దీంతో రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నిక ఏకగ్రీవమైంది. మిగిలిన 21 గ్రామపంచాయతీలకు ఈనెల 17వ తేదీన అధికారులు పోలింగ్ నిర్వహించనున్నారు.





# ఎన్నికల నియమావళిపై అవగాహన..

**శాంతియుత పోలింగ్‌కు సహకరించాలి ..**

**పాల్వంచ డీఎస్పీ సతీష్ పిలుపు**

**ములకలపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు ఎన్నికల నియమావళి మరియు ప్రవర్తనపై ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ డీఎస్పీ సతీష్, మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు పవిత్రమైన ప్రక్రియ ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, లొంగకుండా, నిస్సం దేహంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.ఎన్నికల నిబంధనలను, ఉల్లంఘించినా, శాంతి భద్రతలకు భంగం కలిగించిన ఎవరిని ఉపేక్షించేది లేదు.అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటమని అన్నారు.ప్రజాలు భయం లేకుండా,స్వచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని సృష్టించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ములకలపల్లి శీ. మధు ప్రసాద్,హై స్కూల్ హెచ్ ఎం వెంకటనర్సమ్మ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలి

**కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** శాంతియుత వాతావరణం లో ఓటు హ క్కును ప్రతి ఓటరు వినియోగించుకోవా లని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసు లు కోరారు.కామేపల్లి మండలం పింజర మడుగు, నెమలిపురి గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అలజ డి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించా రు.నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఈనెల 14న మండల పరిధిలోని పంచా యతీల్లో పోలింగ్ జరిగేలా సహకరించా లని కోరారు.ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల కోడ్ ప్రకారం కేసు నమోదు అయితే పాత కేసులు ఉన్న వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం లేదా బైండోవర్ చేయడం జరుగుతుందని సూచించారు. ఎటువంటి గొడవలకు అవకాశం ఇవ్వ కుండా స్థానిక ఎన్నికలను సోదర భావం తో నిర్వహించుకోవాలని కోరారు.ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాల ని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కారేపల్లి సిఐ సునావత్ సాగర్, ఎస్సై పి. శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆరాధ్యులు, మహోన్నత నేత సోనియా గాంధీ

**కొత్వాల ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ తెలంగాణా ప్రజల ఆరాధ్యులు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. యూపిఏ మాజీ చైర్మన్, ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు బర్త్ డే కేక్ ను కట్ చేసి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వా..ల మాట్లాడుతూ యూపిఏ చైర్మన్ గా ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన త్యాగశీలి సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియా కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకి రెడ్డి మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్ కలగట్ల నాగిరెడ్డి, చాంద్ పాషా డిస్ నాగేశ్వరరావు సందు ప్రభాకర్ సోమ వెంకట రెడ్డి ఆడెపు చిన్న వెంకట రామయ్య మార్గం అంకయ్య అజ్మీర జగదీష్ ఇట్టబోయిన రాజశేఖర్ ఆడెపు దయాకర్ శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

# ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి

**సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్**




**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా బృందం, సైబర్ సెక్యూరిటీ విభాగం అధికారులు సంయుక్తంగా సుజాతనగర్ లోని శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో లైంగిక వేధింపులు, సైబర్ భద్రతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ బి.అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ సీఐ ఎస్.జితేందర్, భరోసా ఇన్స్పెక్టర్ బి.రాము, భరోసా ఎస్సై అరుణ, భరోసా కోఆర్డినేటర్ రేణుక, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ అశోక్ మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు వీడియోల మార్పు చేయడం (మార్ఫింగ్), మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ప్రొఫైల్ మోసాలు మరియు డిజిటల్ వేదికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక దాడులు, వేధింపులకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అందించే సేవలను గురించి వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ఆర్థిక సమస్యలను వివిధ ఉదాహరణలతో వివరించారు. భరోసా కేంద్రం స్థాపన అవసరాన్ని, అందించే సేవలను మరియు పిల్లల రక్షణ కోసం అమలు చేసే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. యువత, మహిళలు సైబర్ వాతావరణంలో సురక్షితంగా ఉండేందుకు, జరిగే ఏవైనా వేధింపులను నిర్భయంగా ఆవిష్కరించి సహాయం పొందేందుకు అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# పృథ్విరాజ్ నగర్ పాఠశాలను సందర్శించిన స్టేట్ టీం ఓఎస్డీ సుధాకర్ రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



ఈ రోజు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆఫీస్ స్టేట్ టీం ఓఎస్డీ సుధాకర్ రెడ్డి ఆశ్రమ ఉన్నత పాఠశాల సర్వారం పే సెంటర్ పరిధిలోని టీడబ్ల్యూ యూపీఎస్ పృథ్విరాజ్ నగర్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. తరగతి వారీగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, గౌరవ ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవేశపెట్టిన ఉద్దీపకం2 వల్ల విద్యార్థుల విద్యా సామర్థ్యాలు గణనీయంగా పెరిగింది అని ప్రశంసించారు.. అదేవిధంగా విద్యార్థుల క్రమశిక్షణ, ప్రదర్శన, నేర్పు, శ్రద్ధ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయుల బోధన విధానం అండ్ కృషిని అభినందిస్తూ పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి మరింత అంకితభావంతో పని చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ఎస్సెఆర్పి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ ఉపాధ్యాయులు రమేష్, కౌసల్య, జయదేవ్, సురేష్, నాగేంద్రమ్మ పాల్గొన్నారు

# ఎలక్షన్ డ్యూటీ టీచర్లకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి

**టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్**



**కొత్తగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయితీ ఎలక్షన్ లో డ్యూటీ పడ్డ ఉద్యోగఉపాధ్యాయులకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలని టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో నిర్వహిస్తున్న పంచాయితీ ఎలక్షన్ లు మూడు విడతలలో జరుగుతుందని చెప్పారు. ఈ మూడు విడతలలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని అన్నారు. మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తారీకున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు. కంటిన్యూ గా త్రీ ఫేజ్ ఎలక్షన్ అది కూడా రోజు విడిచి రోజు ఉండడం వలన ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యి అలసిపోయే అవకాశం ఉందని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి వర్ణనాతీతం అని అన్నారు. మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు అనగా 12,15 తారీకులలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్)రాష్ట్ర శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని ఈ డిమాండ్ న్యాయమైన డిమాండ్ అని చెప్పుకొచ్చారు.

# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ, సింగరేణి అధికారులు

**కొత్తగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ గంగాబిషన్ బస్తి అంగన్వాడి సెంటర్ ప్రాంతంలో సింగరేణి రైల్వే డిపార్ట్మెంట్ లకు సంబంధించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న సింగరేణి ఎస్టేట్ విభాగము, కొత్తగూడెం రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు మంగళవారం నిర్మాణాలను అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న స్థలం రైల్వే సింగరేణి సంస్థకు సంబంధించినదని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలిపారు. నిర్మాణం చేస్తున్నవారు వారి వద్దనున్న సంబంధిత డాక్యుమెంట్స్ తీసుకొని కార్యాలయమునకు రావాలని సూచించారు. అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవు

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఈనెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పాల్వంచ మండలంలో కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో పాల్వంచ మండల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి పొత్తులు లేకుండా స్వంతంగా పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు కానీ, పార్టీ వ్యక్తులను ప్రచారంలో వాడుకుంటే కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని కొత్వాల హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసే పంచాయతీల్లో రెబల్ అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటే వారిపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసమల్ల సుందర్రావు, డిస్ నాగేశ్వరరావు, భాషబోయిన అశోక్, కీసర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు

**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని ఎస్సై అజయ్ కుమార్ వివిధ పార్టీల అభ్యర్థులకు సూచించారు. ఓటర్లు తమ ఇష్ట ప్రకారము నచ్చినవారికి ఓటు వేసుకునే అవకాశం ఉన్నందున ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ఓటర్లను భయపెట్టిన బెదిరించిన ప్రలోభాలకు గురిచేసిన ఎన్నికల కోడ్ ప్రకారము కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 14న మండలంలో పోలింగ్ జరగనున్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## బోనకల్లో పోలింగ్ బూత్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బోనకల్, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం బోనకల్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ కేంద్రాల్లో జరిగే ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సదుపాయాలు మొదలగు అంశాలను ఆయన సమీక్షి ంచారు. కలెక్టర్ మాట్లాడుతూ..˘ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి పోలింగ్ బూత్‌లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి. వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలి. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలి," అని అధికారులకు ఆదేశించారు. ఈ



సందర్భంగా ఆయన పోలింగ్ బూత్‌లో నీటి సదుపాయం, ర్యాంపులు, విద్యుత్, షెడులు వంటి అంశాలను పరిశీలించారు. రాబోయే ఎన్నికల్లో శాంతి భద్రతల విషయంలో కూడా పోలీస్ అధికారులతో చర్చించారు. పరిశీలనలో తహసీల్దార్, ఎం రమాదేవి. ఎంపీడీవో, ఆర్ రమాదేవి మండల విద్యాశాఖ అధికారి డి పుల్లయ్య. పోలీస్ అధికారులు. మండల ఎన్నికల సిబ్బంది. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే నా లక్ష్యం

**గత పాలకులు గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు**

**సర్పంచ్ అభ్యర్థి భూక్యభద్రునాయక్**

**బోనకల్, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని రావినూతల గ్రామ అభివృద్ధినే ధ్యేయంగా కాంగ్రెస్, సర్పంచ్ అభ్యర్థిగా భూక్య భద్రునాయక్ ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామ ప్రజలతో ఇంటింటా పర్యటిస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పంచాయతీకి నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ప్రజలు నమ్మి ఓటేస్తే మోసం చేశారు జేబులు నింపుకునే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు రావినూతల గ్రామ అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా మనసులో ఉన్న ఏకైక లక్ష్ ్యం. పారిశు ద్ధం, తాగునీరు సమస్యల నిర్మూలన, రహదారులు, వీధి లైట్లు, సిసి రోడ్లు ప్రజా సమస్యలను



పరిష్కరిస్తానని ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని ఇందిరమ్మ ఇళ్లను కూడా అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లుమంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలోని యువత, మహిళా సంఘాలు, వృద్ధులు తమ సమస్యలను వివరించగా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సహకారంతో గ్రామాన్ని కావలసిన నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రతి ఒక్క ఓటు విలువైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి భూక్య బద్రు నాయక్, కోరారు

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ ను పరిశీలించిన సీఐ మురళి

**ఎన్నికల నియమావళి అమలుపై సిబ్బందికి పలు సూచనలు.**

**ముదిగొండ బోనకల్, ప్రభాతవార్త**

ఎన్నికల నేపథ్యంలో ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన అంతర రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సీఐ మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాల్సి న అవసరాన్ని సిబ్బందికి వివరించారు. ఎన్నికల సమయంలో చోటుచేసుకునే నగదు, మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఐ మురళి సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలను ఎట్టి



పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకుండా తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దులు ఎన్నికల సమయంలో కీలకమని, నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ ద్వారానే అక్రమ రవాణాపై పూర్తిగా నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారికి పలు సూచనలు చేస్తూ ఎన్నికలను శాంతి భద్రతల మధ్య నిర్వహించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, ఏఎస్ఐ సాంబశివరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండలో వినూత్న ఫ్లెక్సీ

**కోతులు, కుక్కల బెడదను నివారించే వారికే ఓటు**

**ముదిగొండ యువతకు మద్దతుగా గ్రామస్తులు తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్**

**ముదిగొండ ప్రభాతవార్గ్రామపంచాయతీ**

ఎన్నికల వేళ ముదిగొండలో యువకులు వినూత్నంగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కోతులు, కుక్కల బెడదకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల తరఫున యువత ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో సంవత్సరాలు తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై అధికారులూ, ప్రజాప్రతినిధులూ చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ ఓటర్లలో అసహనం పెరిగింది. గత కొంతకాలంగా ముదిగొండలో కోతులు, వీధి కుక్కల వల్ల విద్యార్థులకు, మహిళలకు, వృద్ధులకు ప్రాణప్రమాదంగా మారింది. ఉదయం పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కోతుల బెడదతో భయపడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోగులపై కూడ కోతులు అనేకసార్లు దాడులు చేసిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్యపై మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు పలుమార్లు తెలియజేసిన ఎలాంటి చర్యలూ తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎన్నికల



సమయంలో మాత్రం "సేవ చేస్తాం" అంటూ నాయకులు ఇళ్ల ముందుకు రావడం పట్ల యువత మరియు ముదిగొండ ఓటర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామంలో కోతులు, కుక్కల సమస్యను పూర్తిగా నివారించే వారికే ఓటు వేస్తాం" అని స్పష్టం చేస్తూ యువకులు ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. వీధి కుక్కలు కోతులు వల్ల ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్న వీటిని పట్టించుకోకపోవడంపై ముదిగొండ యువతకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నారు. గ్రామ సమస్యను యువత వినూత్న రీతిలో ప్రదర్శించడంతో పలు గ్రామాలలో ఈ విషయంపై చర్చలు కొనసాగుతున్నాయి. తమ గ్రామాలలో కూడా ఇలాంటి సమస్య ఉన్నందున వారు కూడా తమ డిమాండ్లను ఇదే రీతిలో వ్యక్తపరచాలని పలు గ్రామాల్లో చర్చించుకుంటున్నట్లుగా సమాచారం.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మధిర డిసెంబర్ 9 ప్రభాతవార్త**



ఏ ఐసి సి ముఖ్య నాయకురాలు ఎంపీ సోనియా గాంధీ జన్మదినాన్ని మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి శ్రేణులకు పంపిణీ చేశారు. దేశంలో ఆర్థిక సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ యూపీఏ నాయకురాలిగా అనేక ఆర్థిక సంస్కరణలతో పాటు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి దేశ అభివృద్ధికి కృషిచేసిన ఘనత సోనియా గాంధీదే అన్నారు. సుదీర్ఘ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కూడా ఆమెదేనని నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన ప్రజా ప్రభుత్వము ఆధ్వర్యంలో కొనసాగుతుందని ఇందిరమ్మ రాజ్య స్థాపనకు రాహుల్ గాంధీ ప్రధానిని చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా వద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, చేకూరి నాగార్జున డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, నాగ బోయిన రామారావు, బండారి నరసింహారావు, మైలవరపు చక్రి, నూర్ మొహమ్మద్, దూదేకుల జానీ, ఈశ్వర్, అశోక్ పాల్గొన్నారు.




## గ్రామ అభివృద్దే నా లక్ష్యం

**.కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇరుగు కుమారి (బుజ్జి)**



కాంగ్రెస్ గెలుపుతోనే గోవిందాపురం ఎల్ ) గ్రామ అభివృద్ధి సాధ్యంబోనకల్, ప్రభాతవార్త :మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్ )గ్రామ అభివృద్ధినే ధ్యేయంగా కాంగ్రెస్, సర్పంచ్ అభ్యర్థిగా ఇరుగు కుమారి( బుజ్జి) ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామ ప్రజలతో ఇంటింటా పర్యటిస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు పంచాయతీకి నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ప్రజలు నమ్మి ఓటేస్తే మోసం చేశారు జేబులు నింపుకునే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు గ్రామ అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా మనసులో ఉన్న ఏకైక లక్ష్ ్యం. పారిశు ద్ధం, తాగునీరు సమస్యల నిర్మూలన, రహదారులు, వీధి లైట్లు, సిసి రోడ్లు ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని ఇందిరమ్మ ఇళ్లను కూడా అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లుమంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలోని యువత, మహిళా సంఘాలు, వృద్ధులు తమ సమస్యలను వివరించగా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధ్వి జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సహకారంతో గ్రామాన్ని కావలసిన నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రతి ఒక్క ఓటు విలువైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి , కోరారు

## తొలి విడత ఎన్నికలకు ముగిసిన ప్రచారం

**మధిర డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా ప్రచార పర్వానికి మంగళవారం తెర పడింది. మధిర ఎరుపాలెం బోనకల్ చింతకాని మండలాల్లో 106 గ్రామపంచ ాయతీలో 11 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం



కాగా మిగిలిన 95 పంచాయతీలలో గురువారం ఎన్నికలు జరగనున్నాయి. రాజకీయ పార్టీల ఎన్నికల గుర్తులు లేకుండా నిర్వహిస్తున్న ఎన్నికల్లో ప్రత్యక్షంగా రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను నిలిపి ప్రచారాలు ముమ్మరం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు పావులు కదపడం అదే క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ వామపక్ష పార్టీలు బిజెపి జనసేన టిడిపి పలు గ్రామాల్లో పోటీలో నిలవడం తో పొత్తులు అవగాహనల నేపథ్యంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోనున్నారు. ఎర్రుపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన రెండు వర్గాలు సుమారు 16 గ్రామపంచాయతీలలో ప్రత్యర్థులుగా పోటీపడుతుండడం తో ఏకగ్రీవం కావలసిన పంచాయతీలలో ఎన్నిక అనివార్యమైంది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు:మధిర పట్టణం రూరల్ సర్కిల్ పరిధిలో గ్రామాలలో జరగనున్న ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ వెల్లడించారు. పట్టణ రూరల్ సిఐలు దోమల రమేష్ డోంగరి మధు ల ఆధ్వర్యంలో ఆమె సోమ మంగళవారం మండలాల పరిధిలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన గ్రామాలలో ప్రజలతో అవగాహన సదస్సులు నిర్వహించారు. అలాగే బుధవారం గ్రామాలలో నిర్వహించే పోలింగ్ ప్రక్రియకు అవసరమైన బ్యాలెట్ బాక్సులతో పాటు ఇతర సామాగ్రిని సిద్ధం చేయడం జరిగిందని తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. మధిర పట్టణంలో ని టీవీ ఎం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సిబ్బందికి వీటిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఎన్నికల నిబంధనల కనుగుణంగా అధికార యంత్రాంగం సమన్వయంతో పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు రాజకీయ పార్టీలు పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణం లో కొనసాగేలా పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు.

# మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మొదటి విడత లో ఉన్న 2,41,137 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ఖమ్మం, డిసెంబర్ 09, ప్రభాత వార్త:**

జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల పరిధిలోని 192 గ్రామ పంచాయతీ ల్లో 20 ఏకగ్రీవం కాగా, 172 గ్రామ పంచాయతీల సర్పంచులకు ఎన్నికలు జరగనుండగా, 1740 వార్డులకు గాను 2 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 323 వార్డులు ఏకగ్రీవం కాగా, 1415 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 2 లక్షల 41 వేల 137 మంది తమ ఓటు హక్కును వినియోగించు కుంటారని, ఇందులో ఒక లక్షా 16 వేల 384 మంది పురుష ఓటర్లు, లక్షా 24 వేల 743 మంది మహిళలు, ఇతరులు 10 మంది ఉన్నారని తెలిపారు. మొదటి దశ 192 గ్రామ పంచాయతీల్లో 20 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు, 172 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఎన్నిక కొరకు 488 మంది బరిలో ఉన్నారని, 1740 వార్డులలో 2 వార్డులలో నామినేషన్లు దాఖలు కాలేదని, 323 వార్డులు ఏకగ్రీవం కాగా, 1415 వార్డులలో 3424 మంది పోటీలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 2089 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచామని, 1899 పోలింగ్ అధికారులు, 2321 ఇతర పోలింగ్ అధికారులు నియమించామని, 7 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 7 రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 36 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి, 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, 162 సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశాంత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి...

## మోడల్ గ్రామపంచాయతీ తీర్చిదిద్దుతా ఎన్నికల ప్రచారంలో మాలోత్ బలరాం





**కొత్తగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో ఈ ఒక్కసారి తనకు అవకాశం కల్పించాలని నంద తండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మలోత్ బలరాం అన్నారు. చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీలో ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఈ గ్రామ పంచాయతీ రాజకీయ వాతావరణం రోజురోజుకు కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. మద్దతుగా ఓటర్లు గ్రామంలో భారీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరోవైపు గ్రామపంచాయతీ పెద్దలు, యువకుడు చదువుకున్న నాయకుడు ఎన్నుకోవాలని దిశలో గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వాన్ని నుండి వచ్చేటువంటి బడ్జెట్ల గురించి ప్రజలకు తెలియపరుస్తూ అభివృద్ధి దిశగా నడిపించడానికి నిరంతరం కృషి చేస్తాడని ఆలోచనతో స్థానిక ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలరాంకు మద్దతు ప్రకటిస్తున్నారు. నందా తండాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి జిల్లా తో పాటు రాష్ట్రంలోనే మోడల్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడానికి నిరంతరం కష్టపడతానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసమే మీలో ఒకడిలా మమేకమవుతూ మీ సమస్యలు తీర్చడానికి నేనున్నానని బలరాం ప్రజలకు హామీ ఇచ్చారు. కావున ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో నేరస్తుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 7 వేల రూపాయల జరిమాన.

**గుండాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

మండలం కేంద్రానికి చెందిన ఒక మహిళ 2023 సంవత్సరంలో గుండాలకి చెందిన జువ్వాజి జోషి కిరణ్ అనే యువకుడు ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గుండాల సీఐ లోడిగ రవీందర్ కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జి షీట్ ఫైల్ చేశారు . కొత్తగూడెం ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా కోర్టు నందు సాక్షులను విచారించిన అనంతరం మంగళవారం ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి, కొత్తగూడెం పి. వసంత్ జువ్వాజి జోష్ కిరణ్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 7 వేల రూపాయల జరిమానా విధించినైనది. నేరసు_డైన జువ్వాజి జోష్ కిరణ్ ను ఖమ్మం జిల్లా సబ్ జైలుకు తరలించారు.

## రాష్ట్ర ప్రజల దశాబ్దకాల కోరికను నెరవేర్చిన సోనియా

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దకాల కోరికను సోనియా గాంధీ నెరవేర్చారని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం సోనియా గాంధీ కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, నాయకులు ఎండి జాఫర్, చిన్న శీను, కమల్ కోరి, సైదా మియా, వెంకన్న, వచ్చా వెంకన్న, ఇమామ్, పింగళి నరేష్, రామకృష్ణ, సాతిల్ల యాదగిరి, సలీం, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ పార్టీకి బిఆర్ఎస్, సీనియర్ కాంగ్రెస్ నేత మద్దతు

**గుండాల, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

గుండాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో న్యూ డెమోక్రసీ పార్టీ బలపరిచిన గుండాల మండలం బిఆర్ఎస్ పార్టీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో న్యూ డెమోక్రసీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోరం సీతారాములు మాట్లాడుతూ రెండో సారి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ కి, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసం పాపారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి టి రాము, సయ్యద్ అజ్జు, పొంబోయిన సుధాకర్, పొంబోయిన హరినాథ్, సుదర్శన్, రమేష్, ఈసం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## రెండు పంచాయతీలు ఏకగ్రీవం

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**





మండలంలో జరగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 2 పంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి. ధనియాల పాడు పంచాయతీలో సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన సనప సావిత్రి, అదే పంచాయతీలో ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన అంగోత్ ఆంజనేయులును 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుభాష్ నగర్‌లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ వల్లాల మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీలో 12 వార్డులకు గాను 11 వార్డులు ఏకగ్రీవం కాగా, 8వ వార్డులో ఇరువురు పోటీలో ఉండడంతో ఎన్నిక అనివార్యమైంది.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్





**ఖమ్మం డిసెంబర్ 09, ప్రభాత వార్త:**

కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోతుల సమస్యలు పరిష్కరిస్తాను

### నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తా... ప్రచారంలో రుద్రంపూర్ సర్పంచి అభ్యర్థి బానోత్ కేస్లీ..





**. రుద్రంపూర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

రుద్రంపూర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ ఇంటింటి ప్రచారంలో విలుత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలు తనకు తెలుసని, వాటికి పరిష్కారం ఏంటో తాను ముందే ఆలోచించాలని చెప్తున్నారు. ప్రస్తుతం కోతుల సమస్య ఎక్కువగా ఉందని వాటిని కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు తనని గెలిపిస్తే పంచాయతీలో నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేస్తానని ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా క్వార్టర్లో ఉంటున్నారని వారి కోసం కూడా తాను ఆలోచించాలని అన్నారు చాలామందికి కొత్త పింఛన్లు రాలేదని వారికి తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే పంచాయతీలు సర్వతోముక అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు ఈ ప్రచార కార్యక్రమంలో గోపు కుమారస్వామి. రాజాక్. కొలిపాక రాజు. కంచర్ల చంద్రశేఖర్. రవీందర్. కాసార్ల సమ్మయ్య. అబ్బులు.కరుణాకర్. కొలిపాక సత్యనారాయణ. పాల్గొన్నారు.

## మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాను

### పంచాయతీని జిల్లాలోని నంబర్ వన్ గా నిలుపుతాను ప్రచారంలో గౌతపూర్ అభ్యర్థి బానోత్ అనూష...





**రుద్రంపూర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

పంచాయతీ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని తాను ఉన్నత చదువులు చదువుకున్నానని పంచాయతీ సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి కచ్చితంగా చేస్తానని గౌతమ్పూర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ అనూష అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేస్తున్నారు. తాను పట్టభద్రురాలని పంచాయతీకి ఏ విధంగా ఎక్కడి నుంచి నిధులు వస్తాయో అన్నిటిని రాబట్టి రాబట్టి రాష్ట్రంలోనే పంచాయతీని నంబర్ వన్ సాలరీ నిలబెట్టేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. డ్రైనేజీ సమస్యతో పాటు శుభ కార్యక్రమాల కోసం తనవంతు పాటుపడతానని తనకు అవకాశం కలిపి గెలిపించాలని విద్యార్థి చేశారు. గోపు కుమారస్వామి. రాజాక్. కొలిపాక రాజు. కంచర్ల చంద్రశేఖర్. రవీందర్. కాసార్ల సమ్మయ్య. అబ్బులు.కరుణాకర్. కొలిపాక సత్యనారాయణ. పాల్గొన్నారు.

# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**తక్కువ డబ్బులతో ఎక్కువ బీమా**
**పోస్టల్ అవగాహన సదస్సులో**
**సూపరింటెండెంట్ వీరభద్రస్వామి**

ఖమ్మం అర్బన్ డిసెంబర్ 9(ప్రభాత వార్త)

తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామా పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ అవగాహన సదస్సులో వీరభద్రస్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్, ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలాశాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు.



సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సుకన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పది మంది ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఖమ్మం మేనేజర్ రాజేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం

**పాత, కొత్త తేడా లేదు...**
**అందరినీ కలుపుకుపోతాం**
**పనిచేసే వారందరికీ పార్టీలో సముచిత స్థానం**
**ఖమ్మం ప్రెస్ క్లబ్ ఖీమీట్ ది ప్రెస్ఖీ లో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 9 (ప్రభాత వార్త)

పాత కొత్త అనేది ఏమీ లేదు. పార్టీలో ఉన్న వారందరినీ కలుపుకు పోతాం. సమన్వయంతో పని చేస్తాం. రాబోయే కాలంలో ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మహోన్నత శక్తిగా తయారు చేస్తామని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఖీ మీట్ ద ప్రెస్ ఖీ కార్యక్రమంలో దీపక్ చౌదరి పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మీ వ్యూహం ఏమిటి అని ప్రశ్నించగా కాంగ్రెస్ నాయకులందరినీ కలుపుకుపోయి సమన్వయంతో పని చేస్తా. ఇప్పటికే నేను సిటీ అధ్యక్షులుగా నియమితులైన దగ్గర నుండి నగరంలో పాతతరం కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను, కొత్తతరం నాయకులను అందరినీ కలుస్తూ పార్టీ ఎదుగుదల గురించి చర్చించడం జరిగింది. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకుపోతామని రాపోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 100 ఫలితాలను సాధిస్తాం. ఖమ్మం నగర పరిధిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కి చర్యలు..? ఇది నా పరిధిలోనిది కాదు అయినా పార్టీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది ఎలా అధిగమిస్తారు..? ఇది కూడా నా పరిధిలోనిది కాదు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతోంది. ఈ సమస్యను కూడా ఇటు అధికారులు అటు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి



పరిష్కరించేందుకు కృషి చేస్తా. ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి..? ఇంకా కొంతమంది అర్హులకు ఇండ్లు రాలేదు. దీనిపై మీ కామెంట్ అని అడగగా ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారనేది అవాస్తవం. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. ఇది ఒక విడతతో ఆగే పథకం కాదు. ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనేది గొప్ప సంకల్పంతో పని చేస్తోంది. కావున అర్హులైన పేదలందరికీ ఇండ్లు వస్తాయి. ఆందోళన చెందవద్దని తెలిపారు. ఖమ్మం నగరంలోని దేవాలయ కమిటీలలో అధికార పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు ఇస్తారా..? లేదా అనాదిగా దేవాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రాముఖ్యతను ఇస్తారా..? ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు కసరత్తు చేస్తోంది.. ఇంకా తుది నిర్ణయం తీసుకో లేదు. తప్పకుండా పని చేసే వారికి న్యాయం జరుగుతుంది. నగర కమిటీ పూర్తిస్థాయి నియామ కం ఎప్పుడూ ఉంటుంది..? నేనింకా ప్రమాణ స్వీకారమే చేయలేదు. అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. రఘునాథ పాలెం మండలంలో ప్రచారం చేస్తు న్నాను... త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. నగర అభివృద్ధిపై మీ అభిప్రాయం. వచ్చే ఎన్నికల్లో ఎన్ని డివిజన్లు గెలుస్తారు..? ఖమ్మం నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. ఖమ్మానికి మణిహారం తీగల వంతెన, పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, మెడికల్ కాలేజ్ నూతన భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రాష్ట్రానికే ఆదర్శంగా దేశములో రెండోదిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పనులు నగరంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా కోసం పనులు జరుగుతున్నాయి. ఇంకా రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. దీంతో తప్పకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం. గత కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కొంత గలాటా జరిగింది. ముందు గెలిచినట్టు ప్రకటించినప్పటికీ కొన్ని అవాంతరాల తదనంతరం ఓడిపోయినట్టు ప్రకటించారు. అందులో మీరు కూడా ఉన్నారు. దీనిపై మీ కామెంట్..? జరిగిపోయిన వాటి గురించి చర్చ అవసరంలేదు. మా ప్రభుత్వ హయాంలో అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. తమరి గురించి చెప్పండి అని అడగగా నేను ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘంలో తొలుత చేరాను. నాదెండ్ల భాస్కరరావు పని చేస్తున్న సమయంలో పార్టీలో చేరాను. 2003 ఖమ్మం టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా, 2016లో కార్పొరేటర్ గా ఎన్నికయ్యాను. 2019లో ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏఐసీసీ నియమించింది. 2025లో కార్పొరేషన్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యాను. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడిగాను. జిల్లాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు. ఏ పదవి అనేది ముఖ్యం కాదు. అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తే తప్పకుండా పార్టీ గుర్తిస్తుంది. ఈ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షకార్య దర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, యూనియన్ జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సత్యనా రాయణ, యూనియన్ నగర అధ్యక్ష కార్యద ర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్ జనార్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, జర్నలిస్టులు పాల్గొన్నారు.




# రఘునాధపాలెంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ



ఖమ్మం అర్బన్, డిసెంబర్ 9(ప్రభాత వార్త)

గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ నేపథ్యంలో రఘునాధపాలెంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను టౌన్ ఏసీపీ రమణమూర్తి తో కలసి అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మెరుగైన పోలీస్ పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా సెక్షన్ 163 తీవీలీలీ యాక్ట్ అమల్లో వున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాలలో గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణకు తల్లి వంటిది సోనియమ్మ



ఖమ్మం డిసెంబర్9, ప్రభాత వార్త :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వద్దేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్ లకావత్ సైదులు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, భానోత్ రాజు, బిక్షపతి రాథోడ్, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్గీ చిన్నారావు, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు వారు మాట్లాడుతూ... 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారని, రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారని, తెలంగాణ ఏర్పాటుకు సోనియమ్మ కృషిని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె పుట్టిన రోజును తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మూడు ముంతల గంగరాజు యాదవ్, ఫరీద్ ఖాద్రి, సీతారాములు, సురేష్ నాయక్, కిషోర్, హరి నాయక్, పర్వత శ్రీనివాస్, సంగయ్య, కిషన్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, నాగేశ్వరరావు, పుల్లారావు, లక్ష్మీ నరసింహారావు, యశ్వంత్, యాసిన్, మహమూద్, మల్లిఖార్జునరావు, రోశయ్య, నారాయణ, రమణ, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఏన్కూరు,డిసెంబర్ 09, ప్రభాత వార్త

:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని క ల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ యం.ప్రదీప్ బాబు వైద్యులతో అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర మును ఆయన తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అటెండెన్స్..రికా ర్డులను..ఆసుపత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆ సుపత్రిలో వై ద్యం తీసుకుంటున్న రోగులతో మాట్లాడుతూ..వైద్య సేవలపై ఆ యన ఆరా తీశారు.ప్రతిరోజు వైద్యశాలకు వచ్చు ఓ.పిలను అడిగి తెలుసుకు న్నారు.ల్యాబ్ టెస్ట్ లు ఏ విధంగా నిర్వహిస్తున్నారని..డెలివరీస్‌కి సంబంధిం చిన అన్ని రికార్డులు..హాస్పటల్ సిబ్బంది హాజరు రికార్డులను ఆయన పరిశీ లించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి..ఏమందులు అందుబాటులో ఉన్నాయో..ఏవి కొరతలో ఉన్నాయో..రికార్డులు సక్రమం గా..నిర్వహిస్తున్నారో లేదా అని స్వయంగా ఆయన పరిశీలించారు.అదే విధ ముగా ఫార్మసీ రికార్డులను.ఐ.ఎల్ ఆర్ లోని వ్యాక్సిన్ లను పరిశీలించి తగి న సూచనలు..సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రదీప్ బాబు మాట్లా డుతూ..వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని..ఆసుపత్రికి వచ్చే రోగు లకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అన్నారు.అనంతరం మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రధాన సెంటర్ పక్కన ఉన్న గాయత్రి హాస్పిటల్ ను పై అధికారుల మేరకు కల్లూరు



డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీ ప్ బాబు..వైద్యాధికారి భూక్యా రాములు..సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. గాయత్రి హాస్పిటల్ నందు రిజిస్టర్..డాక్టర్..లేకపోవడంతో ఆయన తీవ్ర అ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈహాస్పిటల్ కి ఎలాంటి అనుమతులు లేకపోవడం.. నియమ నిబంధనలు పాటించకపోవడం..సోషల్ మీడియాలో తప్పుడు ప్రక టనలు ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ని అనుమతులతో మరియు రిజిస్టర్ డాక్టర్ తో మాత్రమే క్లినిక్ నిర్వహించాలని..లేనిచో గాయత్రి హాస్పిటల్ ను రద్దు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కా ర్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు,హె ల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,హెచ్ వి రాణి,హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్,ల్యా బ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకట రమణ,ఇతర వైద్య సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.




## తనిఖీ కేంద్రంను పరిశీలించిన డిఆర్‌డిఓ విద్యాచందన

పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 09.



స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన ఎన్నికల తనిఖీ కేంద్రంను డిఆర్డిఓ విద్యాచందన మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ తనిఖీ కేంద్రంలో నమోదు చేస్తున్న వాహనాలు వివరాలను పరిశీలించారు. ఎన్నికల నియమావళి లో భాగంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తనిఖీలు ముమ్మరం చేయాలని స్థానిక పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి తీసుకోన్న చర్యలను ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఘర్షణ ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా పటిస్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం

కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో మంగళవారం



పంచాయతీ ఎన్ని కల ప్రచార పర్వం ప్రారంభమైంది.ఇల్లం దు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రె స్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు ర్నారెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ అనురాధను గెలిపిం చాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాం గ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పి టిసి మేకల మల్లిబాబు యాదవ్,పిఎసి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమం తరావు,జిల్లా నాయకులు మద్దినేని రమే ష్ బాబు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ 12వ,వార్డు ధరావత్ లాలు, 7వ,వార్డు మేకల మల్లికార్జునరావు,9వ,వార్డు ధని యాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధని యాకుల మాధవరావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభు త్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టు బడి ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు ఫ్రీ బ స్సు సౌకర్యం,గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకా లను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్ప టికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలి పించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడు తుందని,గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,శీలం పుల్లయ్య,పా టిబండ ప్రసాద్, షేక్ రబ్బానీ పాషా,దొడ్ల వేణు,భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు,ఉప్పుగండ్ల వీరభద్రం,జన్నార పు లింగయ్య,అంబడిపూడి అప్పయ్య, ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటే శ్వర్లు,ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేం దర్,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను,ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి,చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర,ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న తదితరులు పాల్గొన్నా రు.

## పనిలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

### మణుగూరు ఏరియా లో పర్యటించిన రక్షణ తనిఖీ బృందం

### కన్వీనర్, జీఎం (ఈ అండ్ఎం) ఎన్.దామోదర్ రావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9:

పనిలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతే ప్రమాదాలను నివారిస్తుందని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జీఎం (ఈ అండ్ఎం) ఎన్.దామోదర్ రావు అన్నారు.అయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించి సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఏరియా వర్క్ షాప్ ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రమాద వెనక మానవ తప్పిదం ఉంటుందన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పనుల సమయంలో సెల్ ఫోను పక్కన పెట్టాలన్నారు. తప్పనిసరిగా ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలి అన్నారు. నిరక్ష ్యంగా పనిచేస్తే జీవితంలో చీకటి మిగులుతుందని మణుగూరు ఏరియా జిఎం




దుర్గం రామచందర్ అన్నారు. ప్రతి ఒక్కరు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి ప్రమాదం వెనుక ఒక నిరక్ష ్యం దాగి ఉంటుందన్నారు. తొలుత పనిలో అత్యంత నైపుణ్యతను ప్రదర్శించిన ఉద్యోగులకు, సింగరేణి కళాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి.శ్రీనివాసచారి, సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు, డీజీఎం (పర్సనల్ )ఎస్ రమేష్ ఏరియా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నేతలు వై రాంగోపాల్, వి కృష్ణంరాజు ఏరియా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మదన్ నాయక్, రక్షణ తనిఖీ బృందం సభ్యులు కృష్ణారెడ్డి,దామోదర్, సురేష్, సుధాకర్ నాగసాయి సందీప్ ఏరియా అధికారులు శోభన్ బాబు, విజయపాల్, చంద్ర కిరణ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### మణుగూరు సీఐ పాటి నాగబాబు

మణుగూరు,ప్రభాతవార్త, డిసెంబర్ 9:



ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును శాంతి యుతంగా విని యోగిం చుకొని ఎన్నికల ప్రశాం తంగా జరిగేలా సహక రించాలని మణు గూరు సిఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన మంగళవారం విలే కరులతో మాట్లా డారు. ఈనెల 11న గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటింగ్ జరుగు సమయాల్లో కౌంటింగ్ నిర్వహించే ప్రదేశాల్లో పోలింగ్ కేంద్రాల చుట్టూ ఎవరు కూడ గుమ్మి కూడి ఉండరాదన్నారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఎవరు కూడా ర్యాలీలు నిర్వహించటం, బాణసంచా కాల్చటం ఎంసీసీ కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారం ముగిసిందని, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఎలాంటి క్యాన్వాసింగ్, ర్యాలీలు, సభలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం, ఇతర ఎన్నికల సంబంధిత కార్యక్రమాలు కూడానిర్వహించడం ఎంసీసీ కోడ్ ఉల్లంఘనగా పరిగణించబడుతుందని అయన తెలిపారు

## ఎన్నికల విధుల కేటాయింపులో లోపించిన పారదర్శకత

**కారేపల్లి డిసెంబర్ 09: ప్రభాతవార్త** స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కొందరికి మూడువిడతలలో డ్యూటీలు మరికొందరికి అసలు డ్యూటీ లే వేయలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులు బి.రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపుల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారని, కొందరికి రెండువిడతలు మరికొందరికి మూడు విడతల డ్యూటీలు వేశారన్నారు. అలాగే మరికొందరికి అసలు డ్యూటీ లే కేటాయించలేదన్నారు.అసలు డ్యూ టీలు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని వారు వాపోయారు. అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించ డంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.మూడు విడతల డ్యూటీలు పడ్డవారికి ఒక విడత డ్యూటీ రద్దుచేసి, అసలు డ్యూటీ పడని వారికి, ఒక విడత డ్యూటీ పడ్డవారికి కేటాయించాలన్నారు. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థ లాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరు సటి రోజు ఓ.డి (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.సింగ్యా, వి.రమేష్, కే.శ్యామల, ఏ. సుస్మిత,మూడ్ పుల్లయ్య, జె.పుల్లయ్య,శ్రీదేవి, శంకర్రావు, రాఘవరావు, యం.నాగేశ్వరరావు, శ్యాంకుమార్, నరసింహారావు, జె.నాగేశ్వరరావు, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డి అభ్యర్థులను గెలిపించండి



**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు లు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని బోజ్జాయిగూడెం, మొండితోగు, రొంపేడు, కొమ్ముగూడెం, కోమరారం, మాణిక్యారం, పోలారం, పోచారం, మామిడిగూడెం లలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన అభ్యర్థులు, మసివాగులో స్వతంత్ర అభ్యర్థికి తమ పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రజలకు భూములు సాధించి పెట్టిందని, పట్టాల సాధన కోసం పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. 40 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో దొరన్న, ఎల్లన్న, బాటన్న, కాచనపల్లి అమరులు, లింగన్న, పాషన్న, బోర్ర వీరస్వామి, బోర్ర ముత్తయ్య, పగడాల వెంకన్న, చీమల నరసన్న, చింత పంతులు, ఎల్వి, కోడి శ్రీరాములు పోరు బాటలో తమ జీవితాన్ని ప్రజల కోసం అర్పించారని కొనియాడారు. తమ పార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు తోడ్పడే పథకాల కోసం నిజాయితీగా పనిచేశారని, గ్రామాల్లో రోడ్లు, కరెంట్, పక్కా గృహాలు, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే పథకాల అమలుకు కృషి చేశారని తెలిపారు. చిన్న పదవులకే వ్యక్తిగత ఆస్తులు పెంచుకొని స్వార్థపరులుగా మారి తమ అవసరాల కోసం నమ్మి ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచి పార్టీలను తేలిగ్గా మారుతున్న పరిస్థితి నెలకొందని, తమ పదవులను రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్న సంస్కృతిని తిప్పి కొట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నీ ఓడించేందుకు కుట్రలు, కుయుక్తులతో పాటు అధికారాన్ని వినియోగించి నిర్బంధాన్ని అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి వారి కోసం నిరంతరం కృషి చేసే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె సీతారామయ్య, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, నాయకులు మోకాళ్ళ రమేష్, ఎండి రాసుద్దీన్, యదళ్లపల్లి సత్యం, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు, యూపీఏఛైర్మెన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను స్థానిక జెకె కాలనీ లో మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మ్మ, చోటి బీ, సీత, అనిత, మాణిక్యమ్మ, లావణ్య, విజయలక్షి మ్మ, సుగుణ, సంభాలక్ష్మి మ్మ, సనాసోని షైన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో దీక్షా దివాస్ కీలకం

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం వచ్చేందుకు దీక్షా దివాస్ కీలకమని, కెసిఆర్ దీక్ష చేపట్టడంతో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరంతో రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తెలిపారు. మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, కెసిఆర్ దీక్ష లేకపోతే రాష్ట్ర ప్రకటన, రాష్ట్ర ఏర్పాటు లేదన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ శ్రేణులు కంకణబద్ధులై పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100కు



పైగా గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, సీనియర్ నాయకుడు సిలివేరు సత్యనారాయణ, మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, వాంకుడోత్ తార, టిబిజికెఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సదుపాయాలు సద్వినియోగం చేసుకోండి.

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదాంబసెంటర్ ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ కట్ల కోటయ్య మరియు సిబ్బంది బ్యాంక్ శిరీష డిపాజిట్ల పై మరియు బ్యాంక్ నందు వున్న అన్ని కస్టమర్ సేవలు గూర్చి సింగరేణి గ్రౌండ్ మార్నింగ్ వాకర్సు కు, ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు వ్యాపారులకు ఇతరులకు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో 444 రోజుల డిపాజిట్ పై అన్ని కమర్షియల్ బ్యాంక్ ల కన్నా అత్యధిక వడ్డీ 18 సం .. 60. సం .పౌరులకు7!! సీనియర్ సిటిజన్స్ కు 60. సం. నుండి 7.5!! వడ్డీ అత్యధిక వడ్డీ ఇస్తున్నట్లు గా బ్యాంక్ పాంప్లేట్ ద్వారా సవివరంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ ను సంప్రదించాలని కోరినారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన రూ 430/ 2,00,000/ ఇన్సూరెన్స్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం రూ 20 2,00,000/ ఇన్సూరెన్స్ జనరల్ ఇన్సూరెన్స్ పథకం రూ .2000/ రూ.40,00,000/ ఇన్సూరెన్స్ మొత్తం సం నకు గాను రూ.2456/ చెల్లించి 44,00,000/ ఇన్సూరెన్స్ సదుపాయం ప్రతి ఒక్కరూ పొందాలని కోరినారు. తద్వారా ప్రతి ఒక్కరూ మీ మీ కుటుంబ భద్రత పొందాలని కోరినారు. బ్యాంక్ నుండి ఉద్యోగులకు వ్యాపారులకు గృహ రుణాలు, వ్యాపార,ట్రాక్టర్, రుణాల కు సంప్రదించాలని కోరినారు.. బంగారు ఆభరణములపై వ్యవసాయం పై గ్రామునకు రూ 7000/ చొప్పున ఒక్కొక్కరికి ళ్ళి 50.00 లక్షల వరకూ రుణం ఇచ్చే సదుపాయం ఉందని తెలియ చేశారు. కరెంట్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్ల ఓపెన్ చేసుకోవాలని, కోరినారు. అవసర మైన వారికి జీరో అకౌంట్ లు కూడా ఓపెన్ చేస్తున్నట్లు గా తెలిపినారు. ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం, మ్యూచివల్ ఫండ్స్ చిల్డ్రన్ వి అన్ని రకాలు గా ఉన్నాయని సంప్రదించాలని కోరారు బ్యాంక్ లోమొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ సదుపాయములు ఉన్నట్లుగా, అన్ని రకాల సేవల కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదాంబ సెంటర్ బ్రాంచ్ ను నియర్:కరెంట్ ఆఫీసు దగ్గర వున్న బ్రాంచ్ ను సంప్రదించాలని కోరినారు.

## ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



:రాష్ట్ర ఏర్పాటులో కీలక ఘట్టమై, ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 2009 డిసెంబర్ 9న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేసినందున మంగళవారం విజయ్ దివాస్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు డిసెంబర్ 9 అని, దశాబ్దాల ఆశ ఆవేదన ఆకాంక్షల ఉద్విఘ్నభరితంగా మారిన ఈరోజు ప్రత్యేక రాష్ట్ర సాధన ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టిన సుదినం అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ప్రజలు ఆనాటి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన అద్భుతమైన సందర్భం డిసెంబర్ 9 ప్రకటన అని, తాను సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అంటూ అకుంఠిత దీక్షతో కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, సామల మాధవి, వాంకుడోత్ తార, చీమల సుజాత, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, నెమలి ధనలక్షి మ్మ, కొక్కు సరిత, పింకీ లోదు, రెహనా, ఖమ్మంపాటి రేణుక, లాల్ సింగ్, డేరంగుల పోషం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్, మీర్జా బెగ్, నీలం రాజశేఖర్, నారపాక వసంతరావు, సన రాజేష్, బిబి, నూర్జాన్, మోనిక, ములుగుడు ఉపేందర్ రావు, వంగ సునీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షిదారుల కొరకు త్రాగు నీరు ఏర్పాటు

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



:ఇల్లందు కోర్టు ఆవరణలో ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కక్షి దారుల కొరకు త్రాగు నీటిని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షదారుల కొరకు త్రాగునీటిని ఏర్పాటు చేయడం సంతోషకరమని, సుదూర ప్రాంతాల నుంచి కోర్టు వచ్చే కక్షి దారులకు మోలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా త్రాగునీరు లేక వయోవృద్ధులైన కక్షి దారులు, కక్షి దారుల వెంట వచ్చే పిల్లలకు దాహార్తి తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ముమ్ముందు ఇలాంటి మోలిక సదుపాయాలు కక్షి దారుల కోసం ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు దంతాల ఆనంద్, ఎస్. వెంకటేశ్వర్లు, పి. బాలకృష్ణ, బి. ఊర్మిళ, జూనియర్ న్యాయవాదులు పి. ధనంజయరావు, భరత్, పూజ, కోర్టు, పోలీస్ సిబ్బంది, కక్షి దారులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వేటు తప్పదు

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు**

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే బహిష్కరణ వేటు తప్పదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లచ్చగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ మాడే సునీత పోటీలో ఉండగా, అదే గ్రామ పంచాయితీకి చెందిన కొడెం కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ, పార్టీ నిబంధనలు పాటించకపోవడంతో



కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఇల్లందు మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సస్పెండ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం రోజా, ముక్తి సమత, ఆళ్లెం వెంకటేశ్వర్లు, ఈసం శ్రీరాములు, రాధక్క, ప్రతాప్, యువజన నాయకుడు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పాల్వంచ డిఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులో ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి, ఎన్నికల నియమాలు పాటించాలని ఆయన కోరారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో కావాలని గందరగోళం సృష్టించడం,బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ని ధిక్కరించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు ఖర్చులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
ఎన్నికల హామీ నెరవేర్చని కాంగ్రెస్‌కు, ఆ పార్టీ మద్దతు దారులను గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడిరచి గుణపాఠం చెప్పాలని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. మంగళవారం మండలంలోని ఉట్లపల్లి పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ తరపున నిల్చున్న గంగా భవాని ఎన్నికల



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్ వేసింది, ప్రతి మోరి కట్టింది, గ్రామపంచాతీ కార్యాలయం శ్మశాన వాటిక పల్లె ప్రకృతి వనాలు, ఆరోగ్య కేంద్రాలు కట్టించింది ఏర్పాటు చేసింది కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ నేతలు రెండేళ్లలో ఏం చేసారు? తట్టెడు మట్టి తీసారా? అని అయన ప్రశ్నించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడతామంటే కుదరదు బరాబర్ కేసీఆర్ చేసారు. గులాబీ జెండా గ్రామానికి అండగా ఉందని పేర్కొన్నారు. కనుక ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగా భవాని నీ గెలిపిస్తే ప్రతి ఒక్క హామి ముక్కు పిండి అమలు చేసేలా పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, కాటుకూరు వెంకటేశ్వరరావు, కోడూరి నాగు, సర్పంచ్ అభ్యర్థి గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ సరిహద్దులో పోలీస్ నాకాబంది

### ముమ్మర తనిఖీలు చేపట్టిన సిఐ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
తెలంగా!!ణఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో మంగళవారం పోలీస్ నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ వాహనాన్ని ముమ్మర తనిఖీలు





చేపట్టారు. స్తానిక సిఐ నాగరాజు సరిహద్దు ప్రాంతంలో పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్లను, బస్‌లను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. ఎటువంటి అవాంతర సఘటనలు చోటు చేసుకోకుండా, మద్యం, డబ్బు రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతికుంట చెరువును సర్వే చేసిన అధికారులు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని దొంతికుంట చెరువును సర్వే



అధికారులు మంగళవారం సర్వే నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రుల సూచనల మేరకు జిల్లా సర్వే అధికారులు అశ్వారావుపేట మండలంను సందర్శించి దొంతికుంట చెరువు వద్ద సర్వే ప్రారంభించారు.




## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :*
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మదర్ థెరిసా మండల దివ్యాంగుల



పునారావాస కేంద్రాల నందు ప్రపంచ దివ్యంగుల దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు ఆటలు, పాటల పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపు పొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో స్థానిక ఏపిఎం,సిబ్బంది, మండల సమైక్య ప్రతినిధులు, భవిత ఐ ఈ ఆర్ టి లు అలాగే పునరావాస సేవల కమిటీ సభ్యులు ,నరసింహ రావు, సరస్వతి పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### పాల్వంచ డి.ఎస్.పి సతీష్

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 9 ప్రభాత వార్త :*
ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని డీ.ఎస్పీ. సతీష్ అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయం నందు మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో పోటీ చేయుచున్న సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల నియమావళి నిబంధనలు, శాంతి భద్రతల గురించి



డీఎస్పీ సతీష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని తెలిపారు. ఎన్నికల నిబంధన నియమావళిని పాటించకపోతే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ అధికారులకు సహకరించాలని శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట డిప్యూటీ తాహసిల్దార్ వాణి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి,ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల పరిధిలోని పంచాయితీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిల్ పంపిణీ

*దమ్మపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
స్థానికి టిటిడి కళ్యాణ మండపం వద్ద గల మాదాల అర్జునరావు!!అచ్చమ్మ దంపతుల కుమార్తె గంగాభవాని దివ్యాంగురాలు కావడంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దమ్మపేట మండలంలో నిరుపేద్కలైన వారికి, వృద్ధులకు, ఉచిత కంటి ఆపరేషన్లు, నిరుపేద్కలైన మహిళలకు నాలుగు చక్రాలతోపుడు బండ్లు, వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, అందజేయడం జరుగుచున్నదని అన్నారు. రానున్న కాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రాసూరి వేణుగోపాలరావు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 2చెర్మన్ దారా యుగంధర్, సభ్యులు కక్కిరాల రమేష్, కక్కిరాల వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పదవులు..కాసుల కష్టాలు

**సర్పంచ్ పదవిపై మోజుతో బరిలోకి పలువురు.ఖర్చుకు సరిపడా డబ్బు అందక ఇక్కట్లు.. మాజీ సర్పంచులను చూస్తే మరింత ఆవేదన.**

ఏన్కూరు,డిసెంబర్ 09, ప్రభాత వార్త

:గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేయాలి..ఎలాగైనా గెలవా లనే ఆశతో పలువురు హడావుడిగా నామినేషన్ దాఖలు చేశారు.కానీ నామి నేషన్ వేసిన తర్వాత ప్రచారంలో రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులను చూ సి వారు బెంబేలెత్తిపో తున్నారు.కొద్దో..గొప్పో డబ్బులు ఉంటే చాలు..తమకు ఉన్న పేరుతో సులువుగా గట్టెక్క వచ్చని భావించిన ఆపరిస్థితి లేకపోవడంతో డబ్బులు ఎలా సమకూర్చుకోవాలా..అన్న ప్రశ్న వారిని వేధిస్తుంది.మరో పక్క మాజీ సర్పంచ్ లు..గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు రాక ఇం కా అవస్థలు పడుతున్న తీరు వీరిని మరింత ఆందోళనకు గురిచేస్తుంది.అంతేకాక బాకీలు చెల్లించలేని స్థితిలో ఉన్న మాజీ సర్పంచులను చూసి..ఇప్పు డు అభ్యర్థులకు అప్పులు కూడా పుట్టకపోవడం..దీంతో ఏం చేయాలో పాలు పోవడం లేదని పలువురు వాపోతున్నారు.అయినా బరిలోకి దిగినందున తప్పని పరిస్థితుల్లో ఇళ్లు..భూములు..తాకట్టు పెట్టడం..లేదా బంగారు ఆభర ణాలు అమ్ముతూ డబ్బులు సమకూర్చుకుంటున్నారు. ఖర్చు తడిసి మోపెడు..సాధారణ ఎన్నికలంటే ఖర్చుతో ముడిపడి ఉంది.పార్లమెంటు మొదలు.పంచాయతీ ఎన్నికల వరకు ప్రచారంలో ప్రత్యర్థులకు దీటుగా..వ్యవ హరించాల న్నటూ.. చేతి నిండా డబ్బు ఉంటేనే సాధ్యమవుతుంది.ఇక వెనక తిరిగే క్యాడ ర్ ను మెప్పించాలన్నా డబ్బే కీలకం.లేదంటే తమ అనుకున్న వారు కూడా ప్రచారానికి రాని పరిస్థితి నెలకొంది.ఒకవేళ వచ్చిన ఉదయం టిఫిన్..మధ్యాహ్నము..రాత్రి..భోజనం కాక ఇతరత్రా సమకూర్చాల్సి వస్తుంది.

రూ.లక్షల్లోనే...వేయి ఓట్ల లోపు ఉన్న గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి ఖర్చు..సుమా రు రూ.20 లక్షలు దాటి అవకాశం ఉందని చెబుతున్నారు.రెండు వేల లోపు ఓటర్లు ఉంటే సుమారు రూ.40 లక్షలు..అంతకు మించి ఓటర్లు ఉంటే..రూ. 50 లక్షలు నుంచి రూ.90 లక్షల వరకు సర్పంచ్ అభ్యర్థి ఖర్చు చేయాల్సిందే నన్న ప్రచారం జరుగుతోంది.సొంత



పార్టీ నుంచి పోటీ దిగిన వారిని తప్పించేందుకు ఎంతో కొంత సమర్పించక తప్పడం లేదని చెబుతున్నారు.ఇక ఏకగ్రీవ మైన పంచాయతీలో పోటీ లేకుండా..ప్రచారం చేయకుండా ఖర్చుల బాధ త ప్పుతుందని అందరూ అనుకుంటున్నా..అ క్కడ ఖర్చులు సరిపడ ఉంటున్నాయని తెలుస్తోంది.అందరితో నామినేషన్లు ఉపసంహరించేందుకు ఎంతో కొం త చెల్లించక తప్పడం లేదని..ఆపై గ్రామ పెద్దల ను సంతృప్తి పరచడం..గ్రామ ములో ఏదో అభివృద్ధి పనికి కావలసిన నగదు..సమకూరుస్తామన్న హామీ ఇవ్వాల్సి ఉన్నందున ఖర్చు అందరితో సమానంగా అవుతుందని చెబుతున్నా రు.మాజీ సర్పంచులు కష్టాలను దృష్టిలో ఉంచుకొని..వృధా ఖర్చులు లేకుం డా పోటీ చేయాలని అభ్యర్థులకు..కుటుంబ సభ్యులు..సన్నిహితులు సూచి స్తున్నారు.

# ఓటరు..బీ కేర్ ఫుల్!ప్రలోభాలకు లొంగొద్దు.

**.గెలిచాక సీన్ రివర్స్ అయ్యే అవకాశం**
**.ఆలోచించి నిర్ణయం తీసుకో.**
**.పల్లెను కాపాడుకో.**

..ఏన్కూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త

:అక్క..బావ లేడా..ఎటు పోయిండు..అల్లుడికి ఓటుంది కదా..అత్తమ్మ..మా మయ్యవి కలిపి ఐదోట్లు మనకే పడేలా..మీకేం కావాలన్నా చేసి పెడతా..సా యంత్రం బావతో మాట్లాడుతా.. అంటూ ఓ అభ్యర్థి ఇంటింటికి ప్రచారం సాగుతుందిలా..తమ్మి..మన దగ్గర ఎంతమంది ఉన్నారు..యూత్ అందరిని సా యంత్రం పిలువు..ఓ కాడ కాకుండా వెట్లు..వాళ్లని చిల్డ్ చేద్దాం..వాళ్లకు ఏం కావాలో అడుగు..ఇచ్చేద్దాం.. నిన్ను నేను చూసుకుంటా..నీవు నా రైట్ హ్యాండ్ లెక్క..గెలిచినంక ఏ పని కావాలన్నా చేసే బాధ్యత నాది..అంటూ మరో యూత్ ఓట్ల కోసం గాలం వేస్తున్నాడు..ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో భాగంగా..ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు బంధుత్వాలు కలుపుతూ..ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.అయితే గుడ్డిగా న మ్మి ఓటెయద్దు.వారి గుణ గుణాలను పరిశీలించాలి.పాలనలో సామర్థ్యాన్ని అంచనా వేయాలి.లేకుంటే సీన్ రివర్స్ అయ్యే అవకాశం లేకపోలేదు..నేడు మందు..డబ్బులు పంపిణీ చేసిన వారిని గెలిపిస్తే..రేపు వాళ్లు చేయాల్సిన పనులకు సైతం రేట్లు నిర్ణయిస్తారు.ఇంతకు చాలా రెట్లు అధికంగా వసూలు చే స్తారనే విషయం మరవొద్దు. ఆలోచించండి..నిర్ణయం తీసుకోండి..గ్రామపంచాయతీ ఎన్నికలు అనేవి పల్లె ప్రగతికి ప్రాతిపదిక.అందుకే తాత్కాలిక పలకరింపులు..డబ్బు..మద్యం..ప్రలోభాలకు గురి కావొద్దు..ఆలోచించి ని నర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది.ఓటు వేసే ముందు ప్రధాన ము గా ఈ అంశాలు గమనించాలి.



అభ్యర్థికి పల్లె కోసం..పాటుపడే నిజమైన నిబద్ధత ఉందా..లేదా అని బేరీజు వేసుకోవాలి..ఎన్నికల సమయంలోనే కా దు.. సాధారణ రోజుల్లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటే స్వభావము కలవారా..? అన్నది గమనించాలి..ఎప్పుడూ లేనిది..అసలు కన్నెత్తిని చూడ ని వారు అకస్మాత్తుగా బంధుత్వం కలుపుతూ..అధికారం కోసం ఆరాటపడే వారికి నమ్మి ఓటు వేస్తే ఫలితం ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి..ఓ టు వజ్రాయుధం..దానిని విచక్షణతో..భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విని యోగించుకోవాలి. ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దు.. మద్యం..డబ్బులు కో సం ఆశపడితే ఆ అభ్యర్థి గెలిచాక సీన్ రివర్స్ అయ్యే అవకాశం ఉంటుందనే విషయం మర్చిపోవద్దు.

# పోలింగ్ తర్వాత రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి

ఏన్కూరు, డిసెంబర్ 09, ప్రభాతవార

:గ్రామపంచాయతీ ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని ఉపాధ్యాయులకు కొందరికి మూడు విడతలలో డ్యూటీలు..మరికొందరికి అధికారులు అసలు డ్యూటీలే వేయలేదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యద ర్శి డిఎస్.నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షులు రాంచందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపుల్లో చిత్ర..విచిత్రాలు చోటు చేసుకున్నారని ఆయన అన్నారు.ఇష్టా రాజ్యంగా అధికారులు ఉపాధ్యాయు లకు డ్యూటీలు వేశారని..మరి కొందరికి రెండు విడతలుగా..మరి కొందరికి మూడు విడతలుగా డ్యూటీలు వేశారని ఆయన అన్నారు.అలాగే మరి కొంద రికి అసలే డ్యూటీలు అధికారులు కేటాయించలేదన్నారు.అసలకి



డ్యూటీలు అధికారులు కేటాయించకపోవడంలో వారి ఆంతర్యం ఏమిటో..అర్థం కావడం లేదని ఆయన వాపోయారు.అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించ డంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.మూడు విడతలుగా డ్యూటీలు పడ్డ వారికి ఒక విడత డ్యూటీ రద్దుచేసి..అసలు డ్యూటీ పడని వారికి..ఒక విడత డ్యూటీ పడ్డవారికి కేటాయించాలని ఆయన అధికారులను కోరారు.జూనియ ర్ ఉపాధ్యాయులకు ప్రొసీడింగ్ అధికారులుగా కేటాయించారని..సీనియర్ ఉపాధ్యాయులను ఓపివోలుగా కేటాయించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చే శారు.సీనియర్ ఉపాధ్యాయుల సర్వీసును అధికారులు గుర్తించకుండా వా ళ్లు ఇష్టం వచ్చినట్లు ఓపివోలుగా వేయడం ఏమిటని అధికారులను ఆయన ప్రశ్నించారు.ఇలా వేయడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.జూ నియర్ ఉపాధ్యాయులు దగ్గర సీనియర్ ఉపాధ్యాయులు ఓపివోలుగా పని చేయడం చాలా బాధాకరమైన విషయము అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలు పూర్తిచేసుకొని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వ స్థలాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరుసటి రోజున ఓ.డి(ఆ న్.డ్యూటీ) సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బి.సింగ్యా,వి.రమేష్,కే.శ్యామల,ఏ.సుస్మిత,మూడ్ పుల్లయ్య,జె.పుల్ల య్య,శ్రీదేవి,శంకర్ రావు,రాఘవరావు,యం.నాగేశ్వరరావు,శ్యామ్ ... , నరసింహారావు,జె.నాగేశ్వరరావు,హరియానాయక్ తదితరులు పాల్గొన్నా రు.




## ప్రశ్నించ గలిగే అభ్యర్థిని గెలిపించండి:ఆర్జేసి కృష్ణ




వైరా రూరల్ డిసెంబర్ 9 (ప్రభాతవార్త )

ప్రజా సమస్యల పై ప్రభుత్వాలను ప్రశ్నించే సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ (ఎం),జనసేన పార్టీల ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థిని గా పోటీ చేస్తున్న మెండెం రాములమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన మంగళవారం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపులకు బి ఆర్ ఎస్ హయాంలోనే న్యాయం జరిగిందన్నారు.ఆ కులస్తులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతో పాటు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్ లు గా,పార్టీ బాధ్యులుగా నియమించిన కేసీఆర్ వారిని సముచితంగా గౌరవించారన్నారు.అదేవిధంగా కోకాపేట లో స్థలాన్ని కూడా కేటాయించారని తెలిపారు.బి సి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ దానిని పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు.రాములమ్మ కుమారుడు ఇప్పటికే వార్డు మెంబర్ గా ప్రజాసేవలో వున్నారని,అదే కుటుంబం నుంచి సర్పంచ్ గా పోటీ చేస్తున్న రాములమ్మ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవ చేస్తారన్నారు. పాలకులను, అధికారులను ప్రశ్నించే తత్వం కలిగిన ఆమెను గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం )వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,నాయకులు రాంబాబు,బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు,విశ్వేశ్వర రావు లతో పాటు పలువురు జనసే న నాయకులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం

కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



పొన్నెకల్లు గ్రామం లో మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు సార ధ్యంలో మంగళవారం గేదెలు, ఆవులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పాడి పశువు లకు అన్ని రకాల గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సను,సూడి పరీక్షలు,ఇతర సాధారణ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగింది. చలికాలంలో వచ్చే వ్యాధులకు సంబం ధించి వైద్యాన్ని కూడా అందించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్లు,పశువైద్య సి బ్బంది రాంబాబు,శిరీష,గోపాల్ మిత్ర సూపర్వైజర్, సహాయకులు వంశీ,నాగు, ధర్మ,లక్ష్మయ్య,పాడి రైతులు పాల్గొన్నారు.

## పెరిగిన చలి తీవ్రత

కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



మండలంలో గత రెండు రోజు లుగా చలి తీవ్రత పెరిగింది.వాతావరణం అనూ ... మారిపోయింది.ఉష్ణోగ్రత లు ఒక్కసారిగా పడిపోవడంతో చలి తీవ్ర త పెరిగింది.ఉదయం 10 గంటల వరకు దట్టమైన పొగమంచు,చల్లని గాలుల ప్ర భావం కనిపించింది.ఈ చలి కారణంగా ప్రజలు జలుబు,గొంతు నొప్పితో ఆసుపత్రి కి క్యూకడుతున్నారు.వృద్ధులు,చిన్న పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యా ధికారులు డాక్టర్ ఎన్.చందన, డాక్టర్ జి. శిరీష,వైద్య సిబ్బంది మంగళవారం కోరా రు.

# మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు. ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,... జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం, పినపాక, చర్ల, కరకుగూడం మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 1,428 పోలింగ్ స్టేషన్లు, 1,713 మంది పోలింగ్ అధికారులు, 2,295 మంది సిబ్బంది నియమించారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ కార్యకలాపాలను పర్యవేక్షి ంచనున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తిచేసి, అవసరమైన అన్ని సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. భద్రాచలం-సారపాక వంటి ప్రధాన పంచాయతీల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపును ప్రారంభించి సాయంత్రంలోపు ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి ్మ, డిపిఓ సుధీర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## కోతుల సమస్యలు పరిష్కరిస్తాను నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తా...

### ప్రచారంలో రుద్రంపూర్ సర్పంచి అభ్యర్థి బానోత్ కేస్లీ...

*రుద్రంపూర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

రుద్రంపూర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ ఇంటింటి ప్రచారంలో విలుత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలు తనకు తెలుసని, వాటికి పరిష్కారం ఏంటో తాను ముందే ఆలోచించాలని చెప్తున్నారు. ప్రస్తుతం కోతుల సమస్య ఎక్కువగా ఉందని వాటిని కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు తనని గెలిపిస్తే పంచాయతీలో నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేస్తానని ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా క్వార్టర్లో ఉంటున్నారని వారి కోసం కూడా తాను ఆలోచించాలని అన్నారు చాలామందికి కొత్త పింఛన్లు రాలేదని వారికి తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే పంచాయతీలు సర్వతోముక అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షి ంచారు ఈ ప్రచార కార్యక్రమంలో గోపు కుమారస్వామి. రాజాక్. కొలిపాక రాజు. కంచర్ల చంద్రశేఖర్. రవీందర్. కాసార్ల సమ్మయ్య. అబ్బులు. కరుణాకర్. కొలిపాక సత్యనారాయణ. పాల్గొన్నారు.



## గ్రంధాలయానికి స్టాండ్ ఫ్యాన్లు వితరణ...

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత రెండు సంవత్సరాలుగా చదివి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ ట్రైబల్ డిపార్ట్మెంట్ భారీ లక్ష ్మణ్ మంగళవారం గ్రంథాలయంలో సుమారు ఎనిమిది వేల విలువచేసే స్టాండ్ ఫ్యాన్లను తన భార్య చైతన్య ద్వారా గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయాలు నిరుపేద కుటుంబాలకి దేవాలయాల వంటివని గ్రంథాలయము తనకి జీవితాన్ని ఇచ్చిందని తనలాంటి నిరుపేద కుటుంబంలో చదివి ఇంత ఉద్యోగం సంపాదించడానికి గ్రంథపాలకురాలు ఎంతగానో సహాయపడినారని తెలిపారు. తనలాగా ఎంతోమంది ఆదర్శంగా నిలవాలని గ్రంథాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలను పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష ్మణ్ ఉద్దేశించి వినయ విధేయతలు కలిగి చదువుకున్న ఏకాగ్రతతో చదివి ఒక లక్ష ్యంగా ఎంచుకొని మంచి జాబ్ సంపాదించుకోవడం చాలా అదృష్టమని కష్టపడి చదివిన వారికి తప్పనిసరిగా ఉన్నత స్థానంలో ఉంటారని లక్ష ్మణ్ ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల లక్ష ్మణ్ వైఫ్ చైతన్య గ్రంథాలయ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్షణే ప్రథమం... సెంట్రల్ వర్క్ షాప్ ను సందర్శించిన ఇన్స్పెక్షన్ టీం

*కొత్తగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆరుగురు సభ్యులతో కూడిన ఇన్స్పెక్షన్ టీం సెంట్రల్ వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ ఇన్స్పెక్షన్ టీం కు జీఎం ట్రాన్స్పోర్ట్ రామనాథం కన్వీనర్ గా వ్యవహరించగ విజయ్ కుమార్ ( మెడికల్ సూపరింటెండెంట్ మెయిన్ హాస్పిటల్), ఈగ కృష్ణ రెడ్డి ఎస్ఈ (ఈ!!ఎం), జి. దామోదర్ ఎస్ఈ (ఈ!!ఎం), కె సుధాకర్ ఫోర్మెన్, జి నాగ సాయి సందీప్ ఫోర్మెన్ సభ్యులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ (ఈ !! ఎం) సెంట్రల్ వర్క్ షాప్ దామోదర్ రావు 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో పురస్కరించుకొని మొదట రక్షణ పతాకాన్ని ఆవిష్కరించారు. తరువాత సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగులు వేమన చారి బృందం తో రక్షణ పై అవగాహనా తెలియచేస్తూ ఒక నాటిక ను ప్రదర్శించారు. అప్రెంటిస్ లు ఈ రక్షణ ఉత్సవాలను సాంస్కృతిక నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమములో జి.ఉమా మహేశ్వర్ రావు ఎస్ఈ (ఈ !! ఎం) సెంట్రల్ వర్క్ షాప్, కె వేల్పద్రి ఎస్ఈ (ఈ !! ఎం) 132 కేవీ సబ్ స్టేషన్, ఏఐటియూసీ పిట్ సెక్రటరి, నరేష్, ఐఎన్టియూసీ పిట్ సెక్రటరి కె. పరమేష్, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.






## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితురాలికి అండగా పూర్వ విద్యార్థులు

*పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

గత కొంత కాలంగా అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న



స్నేహితురాలికి వి.యం.బంజర్ జడ్.పి.యస్.యస్. 19962001 వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు 28000/ రూపాయల నగదుని తమతో పాటు 7వ తరగతి వరకు చదివిన శివ పార్వతి అనే స్నేహితురాలికి అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శబరి, అస్మా, భూక్యా. తరుణ్ , బానోత్.కృష్ణ , శీరీ.మీరా, పామర్తి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం....

### కాంగ్రెస్ ఖాతాలో జమైన పంచాయితీలు....

*సత్తుపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త*

మూడో విడత స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 17వ తేదీన జరుగుతుండటంతో నామినేషన్ల ఘట్టం ఉపసంహరణ రోజు మంగళవారం సత్తుపల్లిలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయి అధికార కాంగ్రెస్ పార్టీ ఖాతాలో జమ అయ్యాయి. మూడో దశ జరిగే ఎన్నికల సందర్భంగా తొలిసారి కాంగ్రెస్ పార్టీ మూడు పంచాయతీలు గెలుచుకొని సత్తుపల్లిలో బోణి కొట్టింది. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల గుండ్ల నరసింహారావు, పార్టీ ప్రముఖుల కృషి ఫలితంగా మండలంలో రామ గోవిందాపురం, రామనగరం, నారాయణపురం, గ్రామపంచాయతీలుకాంగ్రెస్పార్టీఖాతాలోజమమయ్యాయి. ఉపసంహరణల చివరి రోజు నాటికి చర్చలు బొజ్జగింపులు అనంతరం కూడా అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ వేసిన నామినేషన్లఉపసంహరించుకోక పోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్న పోటీ బేతు పల్లి ,తుంబూరు, కాకర్లపల్లి, చెరుకుపల్లి, యాతాల కుంట, గ్రామపంచాయతీల్లో పోటీ జరగటం విశేషం. ఏకగ్రీవమైన పంచాయితీలు ఇవే.. మండలంలో ం ా వ ు గోవిందాపురంగ్రామపంచాయతీ సర్పంచ్ గా మందపాటి మోనిక రెడ్డి, రామానగరం సర్పంచ్గా ఒంటెద్దు వెంకటమ్మ, నారాయణపురం సర్పంచ్ గా తేళ్లూరి లక్షి ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమను ఏకగ్రీవం కావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు ఎన్నికైన మోనిక రెడ్డి, వెంకటమ్మ, లక్షి ్మ లు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాలేరులో కాంగ్రెస్ పార్టీ నేతల దౌర్జన్యాలు, ఆగడాలు సాగవు

**పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడి**

**ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నేతలు కుట్రకు తెర లేపారు**

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ధ్వజం**

*నేలకొండపల్లి డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

పాలేరు నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల దౌర్జన్యాలు, ఆగడాలు ఏమాత్రం సాగవని పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఇటీవముజ్జుగూడెం గ్రామంలో జరిగిన సంఘటన నేపథ్యంలో మంగళవారం ఆగ్రామం నందు బిఆర్ఎస్, సిపిఎం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదో విధంగా గెలుపు సాధించాలని తప్పుడు ప్రయత్నాలకు పాల్పడతారనిరెండు, మూడు రోజుల ముందే మాకు తెలుసునని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు బెదిరింపులు సహించరని ఆయన చెప్పారు. ప్రేమ పూర్వకంగా అడిగితేనే ఇక్కడి ప్రజలు ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో మేము ఇంట్లో ఉన్నా గెలుస్తామని ఆయన చెప్పారు.ఎక్కడ నుంచో వచ్చి దౌర్జన్యం చేస్తే మేము సహించమని ఆయన చెప్పారు. మేము కూడా కాంగ్రెస్ పార్టీ వారిలాగా చేయగలుగతాము, కానీ పేద ప్రజలను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేయాలని ఆయన చెప్పారు.ప్రజలకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలోఓడిపోతామనే భయంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జుగూడెం గ్రామంలో కుట్రకు తెరలేపారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, పోలీసుల జోక్యం ఎప్పుడు లేదని ఆయన చెప్పారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు వారి గొప్పల కోసం పోటీ పడుతున్నారని ఆయన విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులే సమస్యలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.చెడు సంస్కృతిని జిల్లాలో ముగ్గురు మంత్రులు తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల తరపున పోటీ చేసే వారిని బెదిరిస్తూ, ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.పోలీసుల ఎంక్వయిరీలో కాంగ్రెస్ నాయకులదే తప్పు అని తేలిందని ఆయన చెప్పారు. తమకు ఓట్లు వేయకపోతే గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఆపుతామని ఎమ్మెల్యేలు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పథకాలను ఆపటానికి మీరెవరు అంటూ ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దుష్ట పరిపాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు వ్యతిరేకతో ఉన్నారని చెప్పారు. ముజ్జుగూడెం గ్రామంలో కూడా తాము విజయం సాధిస్తామని ఆయన చెప్పారు..కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడటం లేదని ఆయన చెప్పారు. బిఆర్ఎస్, సిపిఎం పార్టీలను అణచివేయాలని చూస్తే ప్రతిఘటిస్తామని ఆయన చెప్పారు. పోలీస్ విచారణలో కాంగ్రెస్ వాళ్లే రాళ్లు వేసుకున్నారని తేలిందని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నాయకుల పై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మండల సిపిఎం నాయకులు సిరికొండ నాగేశ్వరరావు దండా సూర్యనారాయణ నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నాచేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి వేణుబాబు, యాతాకుల భాస్కర్, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 2.20 లక్షల ఎకరాలు మొక్కజోన్న సాగుకు ప్రణాళికలు

**యాసంగిలో 3లక్షల వరకు వరి సాగుకు రైతులు సిద్ధం**

**జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

జిల్లాలో 2.20 లక్షల ఎకరాలు మొక్కజోన్న సాగుకు రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య వెల్లడించారు. మంగళవారం ముజ్జుగూడెం గ్రామంలో మొక్కజొన్న సాగును ఆయన పరిశీలించారు. బోదులబండ గ్రామంలో డ్రమ్ సీడర్ సాగును ఆయన పరిశీలించారు. అనంతరం, బోదులబండ గ్రామం లోని పిఎసిఎస్ సొసైటీ తయారు చేసిన రైతు పుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న సాగులో రైతులు బిజీగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 3.5 లక్షల, ఎకరాలలో వరి సాగు చేసినట్లు చెప్పారు. అందులో ఇప్పటి వరకు 2.30 లక్షల ఎకరాలు కోతలు కోసినట్లు చెప్పారు. జనవరి మొదటి వారం లోపు పూర్తిగా వరి కోతలు పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. యాసంగి లో దాదాపు 3 లక్షల ఎకరాలు వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. యూరియా పంపిణీ కోసం సొసైటీలు రైతులకు యూరియా వినియోగ పుస్తకాలను అందించనున్నట్లు తెలిపారు. దీని వలన పంపిణీ పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు వస్తుందని రైతులు నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం నేలకొండపల్లి నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని చెప్పారు ప్రధాని పదవిని తృణప్రాయంగా పక్కన పెట్టిన సోనియా గాంధీ నాయకత్వంలో పని చేయటం తన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్ రామమూర్తి నాయక్, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, గుండా బ్రహ్మం, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల అంజిని, పసుపులేటి ఉపేందర్, కొమ్మూరి నరేష్, . వాకా శ్రీనాథ్, చిట్టెంశెట్టి రాంబాబు, కడియాల నరేష్, చిట్టెంశెట్టి వెంకటేష్, అయితనబోయిన శ్రీనివాసరావు, కనమర్లపూడి రమేష్, సీతారావమ్మ, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ప్రారంభం

*భద్రాచలంటౌన్,(ప్రభాతవార్త :*

భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేడు సాహిత్య స్ఫూర్తి మరియు విద్యా ఉత్సాహంతో కళకళలాడింది. ప్రపంచ ప్రసిద్ధ కవి,"పరడైస్ లాస్ట్" రచయిత జాన్ మిల్టన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు పాఠశాలలో ఒక సాంస్కృతిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ సందర్భంగా పాఠశాలలో ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మజ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భాష



అనేది అవకాశాల తలుపులు తెరవగల శక్తి అని, ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం సాధించిన విద్యార్థులు ప్రపంచాన్ని మరింత ధైర్యంగా ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ఆడియో-విజువల్ సదుపాయాలు విద్యార్థుల్లో ఉచ్చారణ, శ్రవణ నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యం, ఆత్మవిశ్వాసంను అభివృద్ధి చేస్తాయని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి వాతావరణం అందించడం వారి భాషా నేర్పును కొత్త దిశగా తీసుకెళ్తుందని అభిప్రాయపడ్డారు.ల్యాబ్ గోడలను అందంగా అలంకరించిన ఆంగ్ల భాషకు సంబంధించిన ప్రేరణాత్మక కొటేషన్లు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ అలంకరణ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన హిందీ భాషోపాధ్యాయుడు జి. వెంకటేశ్వరరావుని శాలువాతో ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారాన్ని సభలో ప్రశంసించారు.కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జి. రామచంద్రరావు, ఎన్. ఫణి శ్రీ, పి.ఎస్.వి. ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాను

**పంచాయతీని జిల్లాలోని నంబర్ వన్ గా నిలుపుతాను**

**ప్రచారంలో గౌతపూర్ అభ్యర్థి బానోత్ అనూష...**

*రుద్రంపూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

పంచాయతీ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని తాను ఉన్నత చదువులు చదువుకున్నానని పంచాయతీ సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి కచ్చితంగా చేస్తానని గౌతమ్పూర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ అనూష అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేస్తున్నారు. తాను పట్టభద్రురాలని పంచాయతీకి ఏ విధంగా ఎక్కడి నుంచి నిధులు వస్తాయో అన్నిటిని రాబట్టి రాబట్టి రాష్ట్రంలోనే పంచాయతీని నంబర్ వన్ సాలరీ నిలబెట్టేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. డ్రైనేజీ సమస్యతో పాటు శుభ కార్యక్రమాల కోసం తనవంతు పాటుపడతానని తనకు అవకాశం కలిపి గెలిపించాలని విద్యార్థి చేశారు. గోపు కుమారస్వామి. రాజాక్. కొలిపాక రాజు. కంచర్ల చంద్రశేఖర్. రవీందర్. కాసార్ల సమ్మయ్య. అబ్బులు.కరుణాకర్. కొలిపాక సత్యనారాయణ. పాల్గొన్నారు.



# ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి

## : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్‌గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏదులాపురం మున్సిపాలిటటీ పరిధిలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని



అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు చేస్తామన్నారు.. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఎంఆర్వో రామ్ ప్రసాద్, ఎంపిడివో రవికుమార్, శ్రీనివాస్ రావు, సిఐ రాజు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హ(వ్య)స్తం

**మారని నేతల తీరు**

**పంచాయతీ ఎన్నికల్లో వర్గపోరు**

**మరింత బహిర్గతం**

**పార్టీ నేతలపై పొదెం ఫైర్**

**ఎంఎల్ ఏ పిసిసి సభ్యుడు దుర్గా ప్రసాద్ పై ఘాటైన వ్యాఖ్యలు**

**ఆ ఐదుగురిపై చర్యలు**

**అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**అటవిశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య**



చర్ల, (ప్రభాతవార్త)

స్థానిక పంచాయతీ ఎన్నికల ప్రచారానికి చర్ల వచ్చిన మాజీ ఎంఎల్ ఏ అటవిశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య పార్టీ నాయకులపై ఘాటైన వ్యాఖ్యలు చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పత్రికా సమావేశంలో ఆయన ప్రసంగం తీరు పార్టీ నేతలను కార్యకర్తలను అయోమయానికి గురిచేసిందనే చెప్పాలి. ప్రచార పర్వానికి ఆఖరి రోజున పొదెంను తీసుకొని వచ్చి ప్రచారం చేయించి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని పార్టీ అభ్యర్థుల ప్రచారనికి కాంగ్రెస్ లోని కొందరు నాయకులు పొదెం పిలిపించారని సమాచారం అయితే ప్రచారాని మరింత మైలేజ్ తీసుకురావాలని భావించిన వారికి ఆయన మాటలతీరుతో చేదు అనుభవం ఎదురై ఆ వ్యాఖ్యలతో కాంగ్రెస్ హ(వ్య)స్తం అయింది. మేజర్ పంచాయతీ అభ్యర్థి పూజారి సామ్రాజ్యాన్ని గెలిపించాలని అదేవిధంగా పార్టీ గీతదాటి పనిచేస్తున్న మురళీ లంకరాజు ఇర్పా వసంత్ ముమ్మనేని అరవింద్ గుండేపూడి సతీష్ బ్రహ్మానందరెడ్డిలపై క్షమశిక్షణ చర్యలు తీసుకోవాని పార్టీ అధిష్టానానికి సూచన చేస్తానని అన్నారు. ఎంఎల్ ఏ వర్గంగా చెప్పుకుంటున్న ఈ నాయకుల తీరుతో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని అసలు ఎంఎల్ ఏనే సక్రమంగాలేదని విమర్శించారు. అంత వరకు బాగానే ఉందని బావించిన కేడర్ ఊహించని షాక్ తగిలింది. ఎన్నికల సమయంలో పార్టీకి అన్నితానై నడిపించాల్సిన సీనియర్ నాయకుడు పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అభ్యర్థుల ఎంపిక విషయంలో సరైన నిర్ణయం తీసుకోలేని కారణంగానే ఇటువంటి సమస్యలు వచ్చాయని ఆయనే సరైన నిర్ణయం తీసుకుంటే సమస్య ఇంతదాక వచ్చేదికాదన్నారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో ఆయన అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నాడని ఇది సరైన పద్ధతికాదని అన్నాడు. నాయకుడే సక్రమంగా లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆయన మాటలకు పార్టీ నాయకులు కొందరు వంతపాడినట్లు మిన్నకుండా ఉండటంతో వారిలో అంతర్యం ఏమిటో అర్ధంకాక కొందరు నాయకులు కార్యకర్తలు తలపట్టుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీలో అన్నీతానై వ్యవహరిస్తున్న దుర్గాప్రసాద్ పై పొదెం వాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గ విభేదాలు బహిర్గతం అయినట్లైంది. పంచాయతీ పోరు ప్రచార పర్వానికి ముగింపు రోజు పొదెంను బరిలోదింపి అభ్యర్థి విజయానికి బాటలు వేయాలని భావించిన వారికి ఆయన మాటలతో మైలేజ్ రావడం అనేది పక్కన బెడితే పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే చెప్పాలి. ఓట్లు వేసేందుకు రోజున్నర గడువు ముందు జరిగిన ఈ తతంగం మొత్తం సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ వైఖరి బహిర్గతం కావడంతో పార్టీ నాయకులు అభిమానులను ఓటర్లను సైతం విస్మయానికి గురిచేసింది. పార్టీ కోసం ఎంతో శ్రమించా.. నల్లపు దుర్గాప్రసాద్‌కాంగ్రెస్ పార్టీలో ఎంతో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నానని అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయిన ఏనాడు వెనకడుగు వేయలేదని కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసినందు వలనే పార్టీ తనను గుర్తించి పిసిసి సభ్యుడిగా పదవి కట్టబెట్టిందని ఏనాడు ప్రలోభాలకు లొంగలేదని పార్టీ నియమనిభందనలకు కట్టుబడి ఉన్న నాపై తప్పుడు ఆరోపనలు వెయ్యడం సరైన పద్దతి కాదని పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో తనపై పొదెం వీరయ్య చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎంపిటిసి సభ్యుడు పిల్లి బాస్కర్ అడ్డుతగలగా అతనిపై దురుసుగా కొందరు నాయకులు ప్రవర్తించారని తన దృష్టికి వచ్చిందని వారిని సున్నితంగా మందలించారు. పార్టీ కోసం ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నానో తనకే తెలుసు అని తనపై నిందలు మోపడం సరైన పద్దతికాదన్నారు.



## తొలి విడతకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడి**

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు157, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు24, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు590 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరముల జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరములు కఠిన కారాగార శిక్షతో పాటు 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫుల్ అడిషనల్ చార్జ్ ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి... టేకులపల్లి మండలం, శంభుని గూడెంకు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన కుంపటి ప్రవీణ్ కుమార్ 2022/10/23 వ తేదీన తీసుకొని వెళ్లి అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన టేకులపల్లి పోలీస్ వారికి 2022/10/28 న ఫిర్యాదు చేసారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్. వి. రమణ మూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. కుంపటి ప్రవీణ్ కుమార్ పై నేరం రుజువు కాగా, భారత శిక్షాస్మృతి 376 ప్రకారము, ఫోక్సొ చ్నట్ట లోని సెక్షన్లు 5 రెడ్విత్ 6 ప్రకారం, ఇరువది సంవత్సరములు కఠిన కారగార శిక్ష, రూ .15,000 రూపాయల జరిమానా , జరిమానా చెల్లించనీ యెడల మరో ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. ఎల్.వీరాలాల్ లు సహకరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**ఏన్కూరు,డిసెంబర్ 09, ప్రభాత వార్త**

:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని క ల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ యం.ప్రదీప్ బాబు వైద్యులతో అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర మును ఆయన తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అటెండెన్స్..రికా ర్డులను..ఆసుపత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆ సుపత్రిలో వై ద్యం తీసుకుంటున్న రోగులతో మాట్లాడుతూ..వైద్య సేవలపై ఆ యన ఆరా తీశారు.ప్రతిరోజు వైద్యశాలకు వచ్చు ఓ.పిలను అడిగి తెలుసుకు న్నారు.ల్యాబ్ టెస్ట్ లు ఏ విధంగా నిర్వహిస్తున్నారని..డెలివరీస్ కి సంబంధి చిన అన్ని రికార్డులు..హాస్పటల్ సిబ్బంది హాజరు రికార్డులను ఆయన పరిశీ లించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి..ఏమందు లు అందుబాటులో ఉన్నాయో..ఏవి కొరతలో ఉన్నాయో..రికార్డులు సక్రమం గా..నిర్వహిస్తున్నారో లేదా అని స్వయంగా ఆయన పరిశీలించారు.అదే విధ ముగా ఫార్మసీ రికార్డులను.ఐ.ఎల్ ఆర్ లోని వ్యాక్సిన్ లను పరిశీలించి తగి న సూచనలు..సలహాలు అందజేశారు.ఈ



సందర్భంగా ప్రదీప్ బాబు మాట్లా డుతూ..వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని..ఆసుపత్రికి వచ్చే రోగు లకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అన్నారు.అనంతరం మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రధాన సెంటర్ పక్కన ఉన్న గాయత్రి హాస్పిటల్ ను పై అధికారుల మేరకు కల్లూరు డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీ ప్ బాబు..వైద్యాధికారి భూక్యా రాములు..సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. గాయత్రి హాస్పిటల్ నందు రిజిస్టర్..డాక్టర్..లేకపోవడంతో ఆయన తీవ్ర అ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈహాస్పిటల్ కి ఎలాంటి అనుమతులు లేకపోవడం.. నియమ నిబంధనలు పాటించకపోవడం..సోషల్ మీడియాలో తప్పుడు ప్రక టనలు ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ని అనుమతులతో మరియు రిజిస్టర్ డాక్టర్ తో మాత్రమే క్లినిక్ నిర్వహించాలని..లేనిచో గాయత్రి హాస్పిటల్ ను రద్దు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కా ర్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు,హె ల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,హెచ్ వి రాణి,హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్,ల్యా బ్ టెక్నీషియన్ ఉపేర్ల వెంకట రమణ,ఇతర వైద్య సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం

**కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో మంగళవారం పంచాయతీ ఎన్ని కల ప్రచార పర్వం ప్రారంభమైంది.ఇల్లం దు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రె స్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ అనురాధను గెలిపిం చాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాం గ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పీ టిసి మేకల మల్లిబాబు యాదవ్,పిఎసి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమం తరావు,జిల్లా నాయకులు మద్దినేని రమే ష్ బాబు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ 12వ,వార్డు ధరావత్ లాలు, 7వ,వార్డు మేకల మల్లికార్జునరావు,9వ,వార్డు ధని యాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధని యాకుల మాధవరావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభు త్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టు బడి



ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు ఫ్రీ బ స్సు సౌకర్యం,గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకా లను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్ప టికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలి పించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడు తుందని,గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన ప్పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,శీలం పుల్లయ్య,పా టిబండ ప్రసాద్, షేక్ రబ్బానీ పాషా,దొడ్డ వేణు,భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు,ఉప్పుగండ్ల వీరభద్రం,జన్నార పు లింగయ్య,అంబడిపూడి అప్పయ్య, ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటే శ్వర్లు,ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేం దర్,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను,ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి,చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర,ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న తదితరులు పాల్గొన్నా రు.

# ఎన్నికల విధుల కేటాయింపులో లోపించిన పారదర్శకత

**ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి.**

**కారేపల్లి డిసెంబర్ 09: ప్రభాతవార్త**

స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కొందరికి మూడువిడతలలో డ్యూటీలు మరికొందరికి అసలు డ్యూటీ లే వేయలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులు బి.రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపుల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారని, కొందరికి రెండువిడతలు



మరికొందరికి మూడు విడతల డ్యూటీలు వేశారన్నారు. అలాగే మరికొందరికి అసలు డ్యూటీ లే కేటాయించలేదన్నారు.అసలు డ్యూ టీలు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని వారు వాపోయారు. అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించ డంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.మూడు విడతల డ్యూటీలు పడ్డవారికి ఒక విడత డ్యూటీ రద్దుచేసి, అసలు డ్యూటీ పడని వారికి, ఒక విడత డ్యూటీ పడ్డవారికి కేటాయించాలన్నారు. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థ లాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరు సటి రోజు ఓ.డి (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.సింగ్యా, వి.రమేష్, కే.శ్యామల, ఏ. సుస్మిత,మూడ్ పుల్లయ్య, జె.పుల్లయ్య,శ్రీదేవి, శంకర్రావు, రాఘవరావు, యం.నాగేశ్వరరావు, శ్యాంకుమార్, నరసింహారావు, జె.నాగేశ్వరరావు, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలి



**కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

శాంతియుత వాతావరణం లో ఓటు హ క్కును ప్రతి ఓటరు వినియోగించుకోవా లని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసు లు కోరారు.కామేపల్లి మండలం పింజర మడుగు, నెమలిపురి గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అలజ డి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించా రు.నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఈనెల 14న మండల పరిధిలోని పంచా యతీల్లో పోలింగ్ జరిగేలా సహకరించా లని కోరారు.ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల కోడ్ ప్రకారం కేసు నమోదు అయితే పాత కేసులు ఉన్న వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం లేదా బైండోవర్ చేయడం జరుగుతుందని సూచించారు. ఎటువంటి గొడవలకు అవకాశం ఇవ్వ కుండా స్థానిక ఎన్నికలను సోదర భావం తో నిర్వహించుకోవాలని కోరారు.ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాల ని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కారేపల్లి సిఐ సునావత్ సాగర్, ఎస్సై పి. శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బరిలో పార్టీ అధ్యక్షులు

**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో పార్టీ అధ్యక్షులు నిలిచారు. మండలంలోని రామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు బందారు వీరబాబు యాదవ్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. గ్రామంలో ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. పార్టీ అధ్యక్షులు పోటీ చేయటం రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశమైంది. కాగా మండలంలోని ఈకే పేట తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటయింది. మొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నాడంతో అక్కడ త్రిముక పోటీ జరుగుతుంది. ఒకరు కాంగ్రెస్ మద్దతుతో మరొకరు భారత రాష్ట్ర సమితి మద్దతుతో పోటీలో నిలిచారు. ఈకే పేట తండా జనరల్ మహిళకు రిజర్వేషన్ చేశారు. తండాలో త్రిముఖ పోటీ నెలకొంది. సిరిపురం గ్రామంలో కూడా త్రిముఖ పోటీ జరుగుతుంది. కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలవడంతో ప్రచారం రసవత్తరంగా సాగుతుంది.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు

**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని ఎస్సై అజయ్ కుమార్ వివిధ పార్టీల అభ్యర్థులకు సూచించారు. ఓటర్లు తమ ఇష్ట ప్రకారము నచ్చినవారికి ఓటు వేసుకునే అవకాశం ఉన్నందున ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ఓటర్లను భయపెట్టిన బెదిరించిన ప్రలోభాలకు గురిచేసిన ఎన్నికల కోడ్ ప్రకారము కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా సూచించినట్లు తెలిపారు. ఈనెల 14న మండలంలో పోలింగ్ జరగనున్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

యాసంగి సీజన్లో మండలంలో రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు అంటున్నారు. ఈ క్రమంలోనే వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇవ్వక తప్పటం లేదు. మండలంలోని ఆయకట్టు గ్రామాలలో శ్రీ వరి సాగులో భాగంగా వెదజల్లే పద్ధతి అనుసరిస్తున్నారు. డ్రం సీడర్ తో విత్తనాలను చల్లుతున్నారు. కూలీల కొరత, పెరిగిన కూలి ధరల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. డ్రం సీడర్ తో విత్తనాలను వేద చల్లితే ఎకరానికి నాలుగు వేలకు మించి పెట్టుబడి కావడం లేదు. దీంతో రైతులు వెదజల్లే పద్ధతికి మొగ్గు చూపుతున్నారు. పది రోజులు ముందుగానే కోతకు వస్తుందని రైతులు అంటున్నారు. బురద నారమడి చేయడము నారు పెంచటము తదితర ఇబ్బందులు ఉండవు. కలుపు సమస్య కూడా ఉండదని రైతులు అంటున్నారు.